Reg. No. 1118

విడిపత్రిక రెండు అణాల.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 2-9-43 No. 130

స్మాలెన్స్కుకు అపాయస్థితి
బ్రియాన్స్కువద్ద రష్యన్ జయం

మాస్కో, సెప్టెంబరు 1:—

స్మాలెన్స్కు రంగమున డ్నీపరునది ఉత్తరభాగమువద్ద స్మాలెన్స్కు నగరమునకు 50 మైళ్ల ఈశాన్యమున డోరుగోబుజ్ అను పట్టణమును రష్యనులు పట్టుకొనిరి. నిన్న స్మాలెన్స్కుకు 45 మైళ్ల ఆగ్నేయమున యెల్నయా వారికి స్వాధీనమయ్యెను.

యెల్నయానుండి వెనుకకు తగ్గినను తమ సేనలు ఒకచోట నిలువబడుటకుగాను తీవ్రముగా పోరుసలుపుచున్నవని జర్మను ప్రకటనలో కలదు. కొంతి కొలను త్రిందవరకు స్మాలెన్స్క హిట్లరుకు కేంద్రస్థానముగా నుండెను. అతిబలమైన రక్షణలున్నప్పటికిని, ఆ నగరమున కిప్పుడు చాలా అపాయస్థితి ఏర్పడుచున్నది. నగరమునకు 40, 50 మైళ్ల దూరమునగల యెల్నయా డొరోగోబుజులను సోవియటు సేన ఆక్రమించుకొనగా సోవియటు విమానబలము నగరరక్షణలను బాంబులతో మోదుచున్నది. అచ్చటి శత్రు సేనకు సహాయముగా పోవు టాంకుదళములను ధ్వంసము చేయుచున్నది.

స్మాలెన్స్క-బ్రియాన్స్కుల సంబంధం తెగి పోతుంది

యెల్నయా సోవియటు ఆధీనమగుటవల్ల స్మాలెన్స్క రంగమున శత్రుసేనకును మాస్కోరంగ దక్షిణ భాగమునగల బ్రియాన్స్కులోని శత్రుసేనకును సంబంధము కష్టతరమగుచున్నది. యెల్నయాకు ఇంకను 40 మైళ్ల దక్షిణమునున్న రోస్లావలుగూడ రష్యనుల చేతికివచ్చుచో, సంబంధ విచ్ఛేదము సంపూర్ణమగును. కైల్వేమార్గములకూడలి యగు రోస్లావలులోని శత్రుసేనకు క్రమముగా చుక్క ఎదురగుచున్నది. త్వరలో దానిని శత్రువు కోల్పోవచ్చును. ఈ పట్టణమీదుగనే బ్రియాన్స్కుకు సప్లయిలు పోవలెను. ఇది చేతినుండి జారిపోవుచో, బ్రియాన్స్కులోని జర్మనులకు సప్లయిలు లేని దుర్భరపరిస్థితి ఆసన్నమగును.

స్మాలెన్స్క యుద్ధమున రష్యనులు తమ బాంబరు విమానదళమును చాలా విరివిగా ఉపయోగించుచున్నట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలియజేసెను. అదుగడుగునకు శత్రుప్రతిఘటనను ఎక్కువగానున్నప్పటికిని, పురోగమన నిశ్చయముగల సోవియటు బలము, లక్ష్యపెట్టుటలేదు.

స్మాలెన్స్కరక్షణకై శత్రువు విశేషముగా సేనలను తెప్పించుచున్నాడు. నగర మార్గమున టాంకు దళములతో కూడిన శత్రుకాల్బలము రష్యనులను నిలువరించుటకుగాను గావించిన తిరుగుదాడి కార్యకౌశలాలేదు. వందల కొలది జర్మనులు మరణించిరి. వారి టాంకు లనేకము శిథిలమయ్యెను.

యెల్నయానుండి పడమరగాను దక్షిణముగాను తమ సేనలుందుకు నడచుచున్నదని సోవియటు ప్రకటన విశదపరచెను.

బ్రియాన్స్కు ప్రదేశమునకు కొత్తవత్తిడి

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్క ప్రదేశములోని జర్మనులకు క్రొత్త రీతుల ఉపద్రవము తటస్థమైనది ఉత్తర దిశను స్మాలెన్స్క రంగమునగల యెల్నయా రష్యనుల అధీనమగుటచేత స్మాలెన్స్కరంగములోను, దక్షిణ దిశను గ్లూఖోవ్ రిల్స్కుల పతనముతో యీప్రదేశ రంగములోను సంబంధము త్రెగిపోవుటవల్ల అచ్చటి సేనలు తమ సహాయమునకు వచ్చునని ఆశ లేదు. కనుక బ్రియాన్స్క ప్రదేశములోని జర్మను సేన ఎంత సేపటికిని ఒంటరిగా పోరవలసియుండును. కూర్పు కైపునుంచి పడమ

(4..వ పేజి చూడుడు)

కొన్ని జర్మను సేనలు రష్యానుండి నిర్గమనం

స్టాకుహోం, సెప్టెంబరు 1:—

పడమటి యూరోపుపై బ్రిటిష్ అమెరికను సేనలు దండెత్తిన ఏరు కొన్నినిమిత్తం, రష్యాలోనున్న జర్మనుసేనలలో కొన్నిటిని అచ్చటికి పంపినట్లు జర్మను సైనికాధికారవర్గ ప్రతినిధిబర్లిన్‌లోని తటస్థ రాజ్యముల విలేఖరులతో చెప్పెను.

అరబ్బీ రాజ్యసమితి నిర్మాణ ప్రయత్నం

ట్రాన్సుజార్డనుప్రభువు వెఖరి

కైరో, సెప్టెంబరు 1:—

అరబ్బీరాజ్యాల సమితి నొకదానిని ఏర్పాటుచేయుటకై యీజిప్టు ప్రధానియగు నహాస్‌పాషాగారు ప్రయత్నించుచున్నారు. ఇతర మహమ్మదీయరాజ్యాల ప్రభుత్వములతో సంప్రదించుచున్నారు. ట్రాన్సుజోర్డాను అమీరుకు అబుల్‌హుదాగారితో సమాలోచనలు పూర్తిచేసిరి. సిరియాతోను, లెబెనానుతోను పాలస్తీనాతోను ఇతర అరబ్బీ రాజ్యాలతోను ట్రాన్సుజోర్డానుకు గల వ్యవహార సంబంధములన్నియు పరిశీలింపబడెను. ఈ సమాలోచనలన్నియుంచి స్నేహభావంతో జరుపబడెను. అరబ్బీ రాజ్యసమితి నేర్పాటుచేయవలెననే సంకల్పంతోనే యీ సంప్రతింపులు చేయబడెను.

రూజువెల్టువద్దకు వాటికన్ దూత

లండను, సెప్టెంబరు 1:—

నిన్న లిస్బనుకు విమానంలో వచ్చిన వాటికన్ నగరపు గవర్నరు సినార్ ఇన్రికోగలీజీగారు క్రైస్తవ గురువు యొక్క ప్రత్యేకదూతగా వాషింగ్టనుకు వెళ్లుచున్నట్లు జర్మను ఒకర్సీస్ రేడియో చెప్పెను. పోపుగుండి రూజువెల్టు అధ్యక్షునికి ఒక క్రిస్మసేటు సందేశమును వారు తీసికొని పోవున్నట్లు జర్మను రేడియో దెలిపెను.

జర్మనీ శీఘ్రంలో లొంగిపోవునని నమ్మకంలేదు

బ్రెండన్ బ్రాకెన్ అభిప్రాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 1:—

జర్మను సైన్యమంతా శీఘ్రంలో ఓడిపోగలదనే విశ్వాసం తనకు లేదని బ్రిటిషు వార్తా ప్రచారమంత్రి బ్రెజెన్ బ్రాకెన్ గారు యిక్కడ పత్రికా ప్రతినిధులసభలో చెప్పిరి.

ఆస్ట్రేలియా గవర్నరు జనరలు పదవికి విండ్సరు ప్రభువు?

లండను, ఆగస్టు 31:—

ఆస్ట్రేలియా గవర్నరు జనరలు గారి ప్రభువుకు బదులు కొత్త వానిని వేసే విషయమై కొంతకాలము వరకు ఆలోచన జరుగుట అసంభవమైనప్పటికిని ఆ పదవి విండ్సరు ప్రభువుకు యివ్వబడుననే వదంతి యున్నట్లు లీడను అనే వారపత్రిక దెలుపుచున్నది.

మార్కసుద్వీపంపై అమెరికా దాడి

జపానుకుపద్రవంచేరువైనది
జపానుదేశప్రజలకుహెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 1:—

అమెరికా సైనికులు యుద్ధనావలు విమానాలు మార్కస్ దీవిపై దాడి సాగించినట్లు ఒక అమెరికను నౌకా ఉద్యోగి ప్రకటించెను.

ఈ దాడి సెప్టెంబరు 1 వ తేదీ జరిగేలాగున ఉద్దేశింపబడెను. అనుకొన్నరీతిని అక్కడి యుద్ధచర్య సాగుచుండుననియు, శత్రువు తేగలబలమును ప్రతిఘటించుటకు తగినంతబలము అమెరికను దళమునకు యున్నట్లును తెలిపెను. ఈ మార్కస్ దీవి టోకియోకు ఆగ్నేయముగా 1200 మైళ్ల దూరములోను వేకీదీవికి వాయవ్యముగా 900 మైళ్ల దూరమునను గలదు. అమెరికను దళముల చర్యలు అనుకూలముగా సాగినతరువాతనే అక్కడి వార్తలు రేడియోద్వారా తెలియగలదు. అంతవరకు సర్వము రహస్యముగా నుండవలసియున్నదని చెప్పిరి. పెసిఫికు మధ్యభాగమున జపాను స్థలాలను రక్షిస్తున్న ప్రదేశాలలో యీదీవి ఒక ముఖ్యమైన స్థలము. దీనిపై యిపుడు అమెరికను ప్రథమ పర్యాయముగా దాడిసాగింప పూనియున్నారు.

జపాను రేడియోప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 1:—

అమెరికను విమానాలు నావలు బుధవారం ఉదయమున మార్కస్ దీవిపై దాడి జరిపిన వార్తను దెలుపుతూ మార్కస్ దీవి జపానుకు 2000 కిలోమీటర్ల దూరమున మాత్రమే యున్నదనియు, శత్రువు ఉద్దేశించి యుండినయెడల జపానుమీదనే దెబ్బతీయుటకు సాధ్యమై యుండెడిదనియు టోకియో రేడియో ప్రజలను హెచ్చరించెను.

జపానువై విమాన విజృంభణ

సర్ సింక్లేరుగారి ప్రకటన

లండను, సెప్టెంబరు 1:—

జపానుమీద మిత్రవిమానాల విజృంభణ కడు ఉద్ధృతముతో సాగింపబడునని సూచిస్తూ యుద్ధచతుర్థ వార్షికోత్సవ సందర్భమున ఒక ప్రత్యేక ప్రకటనగా ప్రచురించుటకు బ్రిటిషు వైమానిక మంత్రి సర్ ఏ. సింక్లేరుగారు రాయిటరుకు ఒక సందేశమొసగిరి. రాబోవు నెలలో జరిగే యీ దాడుల ఉధృతమును తీవ్రతనుచూచి జపాను హడలిపోగలదని వారు చెప్పిరి.

చైనాసేనలు టోకియో మీదకు తరలి పోగలవు

చైనా వ్యవహారశాఖ మంత్రిప్రకటన

చుంకింగు, సెప్టెంబరు 1:—

చైనాప్రభుత్వపు ప్రచారశాఖామంత్రియగు చాంగుటాయోఫాంగుగారు పత్రికా ప్రతినిధితో ఇట్లు చెప్పిరి:—

చైనాకు బయటనున్న ఇతరప్రాంతాలలోనికికూడా చైనాసేనలు వచ్చి మిత్రసేనలతో కలిసి జపానువారితో పోరాడవలసిన యుద్ధతంత్రావసరము ఏర్పడితే, అందుకు కూడా చైనాసేనలు సిద్ధంగానే ఉన్నవి. శత్రువు ఎక్కడుంటే అక్కడకు చైనాసేనలు వచ్చి పోరాడగలవు. మిత్రసేనలతో కలిసి జపాను ముఖ్యనగరమయిన టోకియో నీదాడుకూడా చైనాసేనలు దండెత్తిపోవలెననియే మా సంకల్పము.

మాటలు బాటనుప్రభువు దక్షిణ పసిఫికు రంగములో సర్వసేనానిగా నియమింపబడియున్నాడు. ఆయన అధికారంక్రింద బర్మా దండయాత్ర సాగింపబడినప్పుడు చైనాసేనలు కూడా ఆయన అధికారంక్రింద ఉంచబడునా అనేవిషయమై నిర్ధారణగా చెప్పుట కింకా కాలం పరిపక్వంకాలేదు.

వౌంటు బాటన్‌గారి కేంద్రస్థానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:—

ఆసియా ఆగ్నేయ ప్రాంతమునకు సర్వసేనానిగా నియమితులైన మౌంటు బాటన్ గారు తమ కేంద్రస్థానమును ఇండియాలో గాని సింహళములోగాని పెట్టుకొనవచ్చును. ఇండియాలో న్యూఢిల్లీ లేదా కలకత్తా రాంచీ అను సింహళములో కొలంబోయందు కేంద్రస్థానము నెలకొల్పుటకు తగినస్థలములని అనుకొనుచున్నారు. మిత్రసేనలు పురోగమనము సాగించిన కొద్దీ, ఈ కేంద్రస్థానమును గూడ ముందుకు జరుపుచుందురు.

ముసోలినీ కాపలా రక్షకభటుల హెచ్చింపు

జూరిక్, సెప్టెంబరు 1:—

లండను ఉన్నత ఫాసిస్టులు దేశంనుండి తప్పించుకొని పారిపోయినందున ముసోలినీకి కాపలాయుండే రక్షకభటుల సంఖ్యను యిపుడు అధికారులు హెచ్చించారని మిలానునుండి వార్తలు తెలుస్తున్నది. పోలీసు నిఘాలో యింతకు పూర్వము బయుండిన మాజీ ఫాసిస్టు ఉద్యోగులిపుడు అరెస్టుచేయబడినకూడా యీవార్తలు దెలిపెను.

ఇటలీతో సంధిరాయబారాలు
శాంతికై పోపుగారి విజ్ఞప్తి

వాషింగుటను, సెప్టెంబరు 2:—

ఇటలీ విషయం ఆలోచించటానికే చర్చిలు, రూజ్వెల్టులు వాషింగుటనులో సమావేశమగుతున్నట్టున్నూ, ఇటలీతో సంధిరాయబారములు జరుగుతున్నట్టున్నూ విషయజ్ఞుల తలంపు. పోపుగారి విజ్ఞప్తి ఈ వూహను బలపరుచుచున్నది.

యుద్ధానంతరం భారత పునర్నిర్మాణము

సంపూర్ణ అధికారాలతోకూడిన జాతీయప్రభుత్వం అవసరం

సర్ యం. విశ్వేశ్వరయ్యగారి ప్రసంగం

బొంబాయి, సెప్టెంబరు 2:—

అఖిలభారత పారిశ్రామికుల సంఘం అధ్యక్షులు సర్. యం విశ్వేశ్వరయ్యగారు నేటిదినం పైసంఘపు త్రైమాస సమావేశానికి అధ్యక్షత వహించి యుద్ధానంతరం భారతదేశ పునర్నిర్మాణ సమస్యగూర్చి ఇప్పుడే సమగ్రంగ ఆలోచనలు జరుగవలసిన ఆవశ్యకతనుగూర్చి హెచ్చరించుచు ఇట్లు చెప్పిరి:—

యుద్ధానంతరం భారతీయులకు రాజకీయాధికారాలు ఎంతవరకు ఇవ్వబడును, అను విషయము తెలిసినగాని పునర్నిర్మాణము గూర్చి ఆలోచనలు జరుపుటకు వీలుండదు. పూర్తి స్వపరిపాలనాధికారం భారతీయులకు ఇవ్వబడనిచో యుద్ధానంతరం దేశమును ఎదుర్కొనను గొప్ప సమస్యలను పూర్తిగ పరిష్కరింప వీలుండదు.

5 సంవత్సరములు ప్రణాళికను తయారుచేసి యుద్ధానంతరం అమలుజరుపవలెను. ఇందులకు కనీసం 1000 కోట్ల రూపాయలు మూలధనం కావలసియుండును. దేశంలో ప్రభుత్వపు ఆధ్వర్యాన పెద్ద పరిశ్రమల నభివృద్ధి పరచవలెను. నిర్బంధ విద్యా విధానమును దేశమునందంతటను అమలు జరుపతగు లెక్కలను సేకరింపవలెను.

కాని దేశంలో జాతీయ ప్రభుత్వం ఏర్పడినగాని పై చెప్పిన కార్యములను సాధింపలేరుండదు. ఇట్టి పరిణామం సాధ్యమని తెలిసినగాని పునర్నిర్మాణమునుగురించి ఆలోచించువారుతనువిధానమునుగ్రహించి పజాలరు.

ఆర్థిక పారిశ్రామిక విషయములందు సంస్కరణమునకు ప్రభుత్వమువారు విముఖులని అనుభవమువల్ల తేలినది. యీ ఆరోపణ సత్యమైనదని ప్రభుత్వమువారే అంగీకరింపకలరు.

బ్రిటిషు యుద్ధనావలు

ఎక్కువగా జిబ్రాల్టరుచేరి యున్నవి

న్యూయార్కు, సెప్టెంబరు 2:—

నాలుగు విమానవాహకనావలు, రెండు యుద్ధనావలు, మూడు క్రూయిజర్లు 20 డిస్ట్రాయర్లు మూడు రవాణానావలు 45 వర్తకనావలు మున్నగునవి గల బ్రిటిషునావల ముఠా జిబ్రాల్టరు చేరియున్నవని లాలీనునుండి సమాచారం తెలిసినట్లు మాడ్రిడ్ నుండి అసోసియేటెడు ప్రెస్సువార్త దెలుపుచున్నది.

చర్చిలుగారును వారి కూతురును కనడా నుండి అమెరికా సంయుక్త రాష్ట్రముల ముఖ్యపట్టణమగు వాషింగ్టనుకు వచ్చిరి. క్విబెక్ సమావేశము విచారించిన అంశములను పూర్తిగా చర్చిలు రూజ్వెల్టుగార్లిచ్చట చర్చింపగలరు. క్విబెకులో ప్రారంభమైన చర్చ లిచ్చట పూర్తియగును. రష్యాతో సంబంధమును గురించి సంభాషణలు కొనసాగును.

సమావేశ కారణము

ముఖ్యంగా ఇటలీ విషయమును విచారించుటకు వారు వాషింగ్టనులో సమావేశమగుచున్నారని విషయజ్ఞులను అధికారులు తెలుపుచున్నారు. ఇటలీతో సంధిరాయబారములు జరుగుచున్నవనికూడ కొందరు తలచుచున్నారు. ఇటలీలోనున్న రోమన్ క్రైస్తవ మతగురువగు పోపుచేసిన రేడియో ప్రసంగము యీ ఊహకు ఉపబలముగా నున్నది.

పోపు విజ్ఞప్తి

పోపుగారు ప్రసంగములో ఇట్లు చెప్పిరి:-

"ఇప్పటి ప్రపంచయుద్ధము యిదివరకు యుద్ధములను తలదన్నినది. విశ్వమానవ కటుంబమును కిది హానికరము. ఆగస్టు 24 వ తేది అన్నిదేశముల ప్రభుత్వములకును ఒక విజ్ఞప్తి చేసితిని. దానిని ఏ ప్రభుత్వమూ పాటించలేదు. పాటించక భీకరయుద్ధము సాగించుచున్నవి. యుద్ధతీవ్రత గరిష్ఠపరిమాణమును పరిమించుచున్నది. యుద్ధముపట్టను హింసపట్టను అన్నిదేశములప్రజలకు రోతపుట్టుచున్నది. అటువంటి యుద్ధమువల్ల తమదేశముమాత్రము ఉన్నతస్థితికి వచ్చునా, ఇది ఏమైనా పోనుబద్ధముగా నున్నదా అని పలువురిలో ఆలోచన అంకురించెను. ఒడంబడికలు వాగ్దానములు ఆచరణలో నిలువకపోవుటవల్లను భగ్నమగుటవల్లను దేశములమధ్య పరస్పర విశ్వాసము లోపించెను. యుద్ధము ముగింపుకు శాంతిప్రారంభమునకు అడ్డంకి కల్పింపబడ్డని బాధ్యత గలవారి నందరిని కోరుచున్నాను. వాంఛనీయమగు శాంతికి పునాది వేసి, సర్వదేశక్షేమమునకు తోడ్పడవలెను. యుద్ధము చేయుచున్న ఇరువాసులవారిలో ఎవరిపుడు అంతర్జాతీయ న్యాయస్థాపనకు మార్గదర్శకులగుదురో, వారుధన్యులు.

కష్టనష్టములకులోనైన ప్రజాకోటి తిండికొరకు శాంతికొరకు ఎదురుచూచుచున్నది. భగవంతుడు సర్వసాక్షి. కలహములను రేకెత్తించి నిరాయుధులను హింసించువారిని ఊరికేపోనియ్యడు. అట్టివారు తగిన శిక్ష అనుభవించగలరు. ప్రపంచశాంతికి అడ్డము నిలుచువారిని నిరాకరించవలెను.

ఈ సంవత్సరాంతముతో యుద్ధాంతము కావలెననియు భ్రాతృభావము నెలకొనవలెననియు నాకోరిక."

ఆర్థికసంపదకు పశుగణం ముఖ్యాధారం
రాజప్రతినిధి ఉపన్యాసము

ఢిల్లీ, సెప్టెంబరు 1:—

అఖిలభారత పశుప్రదర్శన సంఘము యొక్క వార్షికసమావేశం శేడు వైస్రాయి భవనమందు జరిగెను. ఆ సభలో ఉపన్యసించుచు వైస్రాయి యీ క్రింది విషయములు చెప్పెను.

భారతదేశముయొక్క ఆర్థిక సంపదకు పశుగణమే ముఖ్యాధారము. ఈ దేశములోని కోట్లకొలది ప్రజలు పశువులయెడల అమితమైనభక్తి తాత్పర్యములతో వాటిని పూజిస్తారు. అట్టి భక్తికి సహేతుకమైన ప్రత్యక్షాధారప్రమాణము కాన్పించుచునే యున్నది.

నేను యీ దేశమునకు వచ్చినప్పటినుండి యు పశుగణాభివృద్ధియొక్క అత్యంతావశ్యకతనుగూర్చి నొక్కి వక్కాణించుచుంటిని. ఈ ఉద్యమంలో మీరు సాకు పోడ్చడి యుండిరి. ప్రతి చిన్న ఆసామీకున్నూ పశుగణాభివృద్ధి యనేది, సులభ్యమైన విషయమనియు, లాభదాయకమైన పనియనియు గ్రహించవలెను. పాడివస్తువుల అమ్మకమువల్ల రొక్క పూర్వకంగా చెంతనే లాభము కన్పించును. అంతేగాక, ఎక్కువ పాలు సప్లయి అగుటవల్ల ప్రజాకోటికి ఎక్కువ ఆహార ద్రవ్యం సమకూర్చినట్లగును. ఇది దేశానికి మొత్తము మీద లభించే పరోక్ష ప్రయోజనము. దేశములో ఎక్కువ పాలు సమృద్ధిగా లభిస్తే ప్రజలు ఎక్కువగా పాలు త్రాగి ఎక్కువ ఆరోగ్యవంతులై ఎక్కువ జవసత్తువలతో జీవించగలరు. మన బిడ్డలు ఎక్కువ తెలివి తేటలతో ఉంటారు.

దేశములోని పశుగణమును సంస్కరించి వృద్ధిచేయుట విషయములో వ్యవసాయ పునర్నిర్మాణశాఖవారు పరిశోధనలు చేస్తారు. విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, వ్యవసాయధూళశాఖ మంత్రిగారి అధ్యక్షతను ఆకమిటీ ఏర్పాటు చేయబడుచున్నది.

మంచివంగడమునకై ప్రభుత్వశాసన నిబంధనలుండాలి

రష్యాలో కొన్ని ప్రాంతాలలో ఒక విధమైన చట్టము పశుగణాభివృద్ధి విషయములో అమలునందున్నది. ఆవులను దాటించునప్పుడు మంచి వంగడముగలదిగా నిర్ణయింపబడిన ఆబోతులచేతనే దాటించవలెనుగా నిత్తదితరములైన ఆబోతులచేత దాటించరాదు. ఈ చట్టమునకు వ్యతిరేకముగా ప్రవర్తించుట అక్రమముగా పరిగణింపబడును. ఈ దేశములో కూడా అటువంటి చట్ట నిబంధనలను ఉత్తరోత్తరా అమలు పరచుటకు యీ అఖిలభారత పశుప్రదర్శన సంఘమువారు తోడ్పడగలరు.

ప్రపంచములో కెల్ల అత్యంతాధికమైన జనాభాగల యీ దేశంలోని ప్రజలకందరికిని పంటధాన్యములను పండించి యిచ్చేది పశువు. ప్రతిధాన్యపు గింజయున్నూ పశువులు పాటుబడితేనే పండుచున్నది. పండిన ప్రతిగింజయున్నూ పశువులు పాటుపడితేనే బండ్లమీద రవాణా అవుతోంది. గ్రామాలనుంచి బస్తీలకు ఆపంటను చేర్చేది మనపశువులే. మనబిడ్డలు పెరిగి పెంపొందుటకు వారు త్రాగేసొలను పశువులు యిస్తున్నాయి. ఈ పాలు త్రాగుటవల్లనే బిడ్డలకు దేహారోగ్యంతోబాటు బుద్ధిబలము కూడా ఏర్పడుచున్నది. కాబట్టి భారతదేశంలోని కోట్లకొలది ప్రజల ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధులన్నియు యీ పశుగణముమీదనే ఆధారపడియున్నది. యీ దేశంలోని ప్రజలు పశువులను దైవసమానంగా పూజిస్తున్నారంటే అందులో చాలా అర్థం ఉంది. కనుక యీ సంఘమువారు చేయుచున్న కృషిచాలా ముఖ్యమైనది. మీరు యీదేశములోని గ్రామవాసులను యీ రీతిగా మంచిదశలోనికి తెచ్చి దేశానికి మహోపకార ఇంకను మున్ముందు చేయగలరనియేనా నమ్మకము.

బర్లినుపై అత్యుగ్రమగు దాడి

శత్రువుకు విశేషనష్టం

లండను, సెప్టెంబరు 1:—

నిన్నరాత్రి బర్లినుమీద రెండువందలు అత్యుగ్రముగా దాడులు జరిగెననియు, చాలా బరువుగల గొప్ప ప్రేలుడు బాంబులు, చిచ్చుబాంబులు 45 నిముషములసేపు ఆర్. ఏ. యఫ్. విమానాలు పరిసించెననియు ఒక ప్రకటన దెలుపుచున్నది. ఆకాశములో మేఘాలు ఆవరించియుండినందున ఫలితాలు సరిగా కానరాలేదు. అయినను పెద్ద మంటలుమాత్రం కన్పించెను. దీనినిబట్టి శత్రువు విశేషనష్టం చేకూరియుండునని ఎంచవచ్చును. ముఖ్యపట్టణంమీదను అందుకు సమీపమునను శత్రువు అనేక పోరాటవిమానాలు దెచ్చినవనిహూ సాలను అటకాయించెను. ఈ పోరాటంలో కొన్ని శత్రు విమానాలు నష్టమైనవి. మన విమానాలలో 48 కన్పించలేదు.

బ్రిటిషు యుద్ధనావలు

ఎక్కువగా జిబ్రాల్టరుచేరి యున్నవి

న్యూయార్కు, సెప్టెంబరు 2:—

నాలుగు విమానవాహకనావలు, రెండు యుద్ధనావలు, మూడు క్రూయిజర్లు 20 డిస్ట్రాయర్లు మూడు రవాణానావలు 45 వర్తకనావలు మున్నగునవి గల బ్రిటిషునావల ముఠా జిబ్రాల్టరు చేరియున్నవని లాలీనునుండి సమాచారం తెలిసినట్లు మాడ్రిడ్ నుండి అసోసియేటెడు ప్రెస్సువార్త దెలుపుచున్నది.

"ఇండియా కొక యుద్ధనావ"
యుద్ధసేవయొక్క
ముద్రాసు ప్రదర్శనము
రు. 10,00,000 లతో
ప్రారంభించినది.
వారికి మీ చేయూత
నొసంగుడు.



కావలెను

ఎ. ఎ. యం. సెకండరీ బాలికా పాఠశాలకు 7-B విద్వాన్ ప్యాసైన తెలుగు పండితులు వెంటనే కావలెను. జీతము నెల 1-కి రు. 30+రు. 3 అలవెన్సు. పురుషులుకూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును. I, II, III ఫారములలో తెలుగు బోధించగల సెకండరీగ్రేడు ప్యాసైన స్త్రీలైనను దరఖాస్తులు పంపుకొనవచ్చును. జీతము రు. 25+రు. 3 అలవెన్సు. ఈక్రింది అడ్రసుకు దరఖాస్తులు పంపుకోవలెను:—

కరస్పాండెంటు,
ఎ. ఎ. యం. సెకండరీ బాలికాపాఠశాల
మదనపల్లి.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

హెడ్డాఫీసు : మద్రాసు.

అనంతపూరు, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ధారాళమైన కమీషనుపద్ధతులపైన చీఫ్ ఏజెంట్లు ప్రత్యేక ఏజెంట్లు, సాధారణ ఏజెంట్లుగా పనిచేయుటకు, పలుకుబడి, సమర్థత, అనుభవముగలవారు కావలెను.

వి. వెంకటాచలం, ఎం. ఎ. బి. ఎల్.,
సెక్రెటరీ.

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ స్టాలు, ఆర్డనైజర్లు ఇన్‌స్పెక్టర్లు కావలెను. మరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

నోటీసులు

మద్రాసు కార్పొరేషను

తండియారుపేటలో కార్పొరేషన్

మార్కెట్టు ఫారమునందు 1948 సెప్టెంబరు 10 వ తేదీ లగాయతు ఒక సంవత్సరం వరకు కూరగాయలను కొనుగోలుచుకొనుటకు, పశువుల మేపుకొనుటకుహక్కు 1948 సం॥ సెప్టెంబరు 6 వ తేదీ సోమవారం సాయంత్రం 3 గం॥లకు మద్రాసు కార్పొరేషను ఇంజనీరుగారిచే అమ్మబడును.

ఇతర వివరములు ఇంజనీరుగారిమండి తెల్సుకొనవచ్చును.

కిప్పన్ చిట్టిబాబు, 31-8-1948. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు

విజయనగరం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 132/43

వాది:— విజయనగరం మ్యూనిసిపల్ కౌన్సిలువారు.

ప్రతివాది:—వడ్డి సూర్యనారాయణ.

ప్రతివాదికి దావా సమను.

పై నెంబరున వాదిగారు ప్రతివాది తా॥ విజయనగరం కోట్ల మూడప్పేఠలో వుండుకున్న అసెస్మెంటు నెం 4645/$\frac{314}{1}$ బరుగల యింటిపైని 1940-41 లో $\frac{1943-44}{1}$ సం॥రములకు చెల్లవలసిన పన్నులు రాబట్టేనిమిత్తం దావా తెచ్చియున్నారు. సదరుదావా ప్రతివాది హాజరు నిమిత్తం 25-9-48 తేదీని వాయిదాపడియున్నది. ప్రతివాదికిగల ఆక్షేపణ సదరు తేదీని కోర్టువారితో మనవిచేసికోవలెను. అందుకు తిప్పిన యడల ప్రతివాది పరోక్షమందు సదరు దావా విచారణకాబడును.

ఎం. వి. కృష్ణారావు,
వాది తరఫు వకీలు.

గణేశ్ కెక్స్ అన్ని వగైరలకు అత్యుత్తమమైనది

శగలకు రామబాణం
మనసారదిందిని

ఎరుపు, తలుపు, పసిమి మొదలగు అంటు రోగములకు, స్త్రీల కుసుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రకటన

రేపు వినాయకచవితికి కార్యాలయమునకు సెలవు. కనుక ఆంధ్రపత్రిక ప్రకటింపబడదు.

మేనేజరు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద శు॥ చవితి 1943 సం॥ సెప్టెంబరు 3 శుక్రవారం

శు॥ చ తె 5-39 హస్త ఉ 7-28 వర్జ్యం మ 3-48 ల 5-28 రు. వినాయకచవితి.

శు॥ పంచమి సెప్టెంబరు 4 శనివారం

శ॥ పం తె 5-26 చిత్త ఉ 8-27 వర్జ్యం మ 2.9 ల 3-47 రు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ భాద్రపద శుక్ల తృతీయ గురువారము

అక్రమ నిషేధము

బెంగాలులో ప్రజలు తిండి లేక పడుచున్న బాధలగాంచి కంటనీరు పెట్టనివారుండరు. కలకత్తావంటి రాజధానీనగర వీధులయందు, ప్రతిదినమును బహిరంగముగ ననేకులు క్షుద్బాధచే కృశించి శల్యావశిష్టులై ప్రాణము నిలుపుకొనుటకు గంజియైన లభింపక, మృతిదప్పి ఒక్కొక్కరుగ ఉసురుల విడచుచున్నటు లింకను వార్తలు వచ్చుచునే యున్నవి. ఇక జిల్లాలయందలి ప్రజలస్థితిని గురించి వేరుగ చెప్పనే యక్కరలేదు. అభాగ్యులగు నీ ప్రజలకు తాత్కాలికముగ నైన అన్నదానమున కేర్పాటు లొనర్చుటకు, డాక్టరు శ్యాంప్రసాదు ముఖర్జీగారును, ఇతర నాయకులును సకల ప్రయత్నములు గావించుచున్నారు. ఇట్టి కష్టసమయమున బెంగాలు ప్రజలపై, భారతావనియందంతట నిపుడు వ్యాపించి యున్న సానుభూతికి, ముఖర్జీగారివంటి ప్రజానాయకుల ప్రకటనలును విన్నపములునే కారణమనుటయందేమాత్రము నతిశయోక్తి లేదు.

ఇట్టిస్థితిలో బెంగాలు నందలి ఆహార సమస్యను గురించి శ్యాంప్రసాదు ముఖర్జీగారి టీవల గావించిన ప్రకటనను, భారత ప్రభుత్వమువారు— బెంగాలునందు తప్ప,—భారతదేశము నందలి ఇతర ప్రాంతములలోని పత్రికలు ప్రకటింపరాదని నిషేధించుటకంటె విపరీతముండదు. ఈ చర్యను ఖండించుచు పండిత కుంజ్రూగారు స్టేటుకౌన్సిలు నందు దెచ్చిన అడ్జర్నమెంటు ప్రతిపాదనపై జరిగిన చర్చ సమయమున, దేశీయాంగకార్యదర్శి కాన్‌రాన్ స్మిత్తుగారు సెలవిచ్చిన సమాధాన మేమాత్రము సంతృప్తికరముగ లేదు. ముఖర్జీగారి ప్రకటనను నిషేధించుటకు ప్రభుత్వ కార్యదర్శి రెండు కారణములను దెలిపెను. అందొకటి—దానిని పత్రికలు ప్రకటించుచో, దేశరక్షణకు భంగము గలుగునని. రెండవది ముఖర్జీగారి ప్రకటన బెంగాలు మంత్రివర్గమును తీవ్రముగ విమర్శించెనని. ప్రభుత్వ కార్యదర్శి నుడివినటుల నిజముగ నిది దేశరక్షణకు భంగకరమైన దగుచో, బెంగాలునందలి పత్రికల నెందుకు ప్రకటింపనిచ్చిరి. బెంగాలు పత్రికలు ప్రకటించిన లేని ఉపద్రవము, ఇతర రాష్ట్రములలోని పత్రికలు ప్రకటించిన యెడల సంభవించునా? అంతియగాక, ముఖర్జీగారి ప్రకటనను మొదట బెంగాలునందలి 'ప్రెస్ అడ్వైజరు' చూచి, ప్రకటించుట కనుమతించెనని ప్రభుత్వసభ్యుడే వెల్లడించెను. దేశరక్షణ కంత ప్రమాదకరమైనదే మైనను న్నచో, కలకత్తానందలి ప్రెస్ అడ్వైజరు అనుమతించియుండునా! ముఖర్జీగా రాప్రకటనలో కొత్తగా దెలిపిన విషయము లెవ్వియు లేవనియు, దానిలో నిరాక్షేపణీయములును, ప్రకటనార్హములును అగు భాగములు కొన్ని కలవనియు స్మిత్తుగారు గూడ తమ ప్రసంగమునం దంగీకరించి యుండిరి గదా? అట్టి భాగముల నైన ప్రచురించుటకు అనుమతింపక ముఖర్జీగారి ప్రకటన నంతను పూర్తిగ నిషేధించుట, విపరీతము గాదా?

స్మిత్తుగారు దెలిపిన రెండవకారణము ఇంతకంటెను గూడ గర్హ్యమైనది. బెంగాలునందు "ప్రజాప్రాతినిధ్య పరిపాలన" యున్నదని అధికారులు దెలుపుచున్నారు. అందుచే బెంగాలునందలి ఆహార సదుపాయముల కల్పించు బాధ్యత అచటి మంత్రివర్గముపైన నున్నది. మంత్రివర్గము తమ బాధ్యత ను సరిగ నిర్వహింపని యెడల, వారు బాధ్యతను గుర్తించు నటులొనర్చుటకు గాను కఠినముగ విమర్శించుటకును, అవసరమగుచో మంత్రి వర్గమును మార్చుటకును ప్రతి పౌరునకు హక్కుగలదు. అందును తిండిలేక ప్రతిదిన మనేకమంది వీధులలో మరణించుచున్నపుడు, ఆట్టిస్థితికి కారణ భూతమగు మంత్రివర్గమును ఎంత కఠినముగ నైనను విమర్శించుట, ప్రజానాయకుల కధికారము గలదు. అధికారమే గాదు. వారి కది ఉపేక్షింపరాని పవిత్రధర్మము. అట్టి విమర్శనయందు, అసత్యములు గాని అతిశయోక్తులుగాని యున్నయెడల, బెంగాలు మంత్రివర్గమే చర్య గైకొనవచ్చును కాని ఈ సందర్భమున, బెంగాలు మంత్రివర్గము, ముఖర్జీగారి ప్రకటన నేమాత్రము నాక్షేపింపలేదు. అట్టిచో, భారత ప్రభుత్వ మిట్టి నిషేధములకు గడంగుట కంటె అక్రమ ముండునా?

ప్రభుత్వమువారి చర్యవలన, ప్రజల విమర్శనా స్వాతంత్ర్యము భగ్నపరచుటయేగాక, తామే పీడితులగు బెంగాలు ప్రజలకు గూడ చాల హాని యొసర్చిరి. భారతదేశమందన్ని ప్రాంతములును సానుభూతితో తోడ్పడినగాని బెంగాలు ప్రజల కష్టము లీడేరవు. ఆహారధాన్యముల ఉత్పత్తి వినిమయములయందుగూడ వివిధరాష్ట్రముల కిపుడిట్టి అన్యోన్యత చాల అవసరము. శ్యాంప్రసాదు ముఖర్జీగారివంటి వంగనాయకుడు, బెంగాలు ప్రజల దుస్థితిని వివరించుచు గావించిన ప్రకటనను నిషేధించుట నలన, భారత ప్రభుత్వమువారు ఆ రాష్ట్రమునందలి క్షుత్పీడితుల కితర ప్రాంతము లొసగగల సహాయమును కొంతవరకైనను అంతరాయం గల్గించిరని చెప్పక తప్పదు.

నేటుకౌన్సిలు అసెంబ్లీ శరత్కాల సెషనులు

ఢిల్లీ, సెప్టెంబరు 1:—

స్టేటుకౌన్సిలు శరత్కాల సెషను నవంబరు 15 వ తేదీని ప్రారంభం అవుతుందని తెలిసింది. ఇదివరకు ప్రకటించబడిన రీతిగా అసెంబ్లీ సెషను ఒకవారం ముందుగా ప్రారంభమవుతుంది. కొత్తరాజప్రతినిధి వారు నవంబరు 15 వ తేదీని రాజప్రతినిధిగా మొదటి ఉపన్యాసం చేస్తాడని అనుకుంటున్నారు.

బెంగాలులో కరువు

రాష్ట్రప్రభుత్వ ఉదాసీన భావము

బడ్జెటును నిరాకరింపవలెనని ఫజ్లుల్ హక్కు సూచన

కలకత్తా, సెప్టెంబరు 2:—

బెంగాలునందలి ఆహారపరిస్థితుల విషయమై బెంగాల్ ఎసెంబ్లీలో ప్రతిపక్షపక్ష నాయకుడగు; ఏ. కే. ఫజ్లుల్ హక్కుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ప్రకటనలుచేయుట తప్ప, నిరర్థకమగు ఆశలు కలిగించుటతప్ప ప్రజలకష్టములను తగ్గించుటకు బెంగాలుమంత్రు లేమియుం చేయుండలేదు. ప్రజలకు సహాయము చేయుభారము నువారు ధర్మాత్ములపై బెట్టిరి. ఉచితధోజనశాలలు మున్నగు సంస్థలలో శతాంశమునుగూడ ప్రభుత్వమువారు ప్రారంభించి నిర్వహించుటలేదు. ఇట్టి దుర్భర దుస్థితి యేర్పడినప్పుడు ప్రజలకు అన్నము పెట్టు బాధ్యతను ప్రభుత్వమువారు వహించవలసియుండుట తత్ఫలవసరము. ఆహారపదార్థముల నెక్కడినుండి తెప్పించినను, ఏవిధముగా పంచినను, ప్రజలకు కడుపునిండ అన్నము పెట్టు బాధ్యతను ప్రభుత్వమువారు వహించవలెను. ఇట్లు చేయుటయే తమ దృఢసంకల్పమని ప్రభుత్వమువారు ప్రకటించుచో ప్రభుత్వమువారికి తోడ్పడనివా రెవ్వరు నంటిరు.

బడ్జెటును నిరాకరింపవలెను

ప్రజల ప్రార్థనలను ప్రభుత్వమువారు ఆలకింపనిచో రాబోవు శాసనసభలో ప్రతిపాదింపబడనున్న బడ్జెటును ప్రతిఘటించి తోసివేయుట ఎసెంబ్లీ,కౌన్సిలునందలి ప్రతిసభ్యుని ధర్మమైయున్నది. ఏ విధముగానైనను మంత్రులు అధిక సంఖ్యాకులను తమవైపున కాకర్షించి బడ్జెటును ఆమోదింప జేయుదురని నాకు తెలియును. మన ప్రతిఘటన ఫలింపకుండ చేయుటకు వారగణంబించు పద్ధతులను నేనెన్నుట చర్చింపబూనుకొనను. కాని మా విధి మాత్రం స్పష్టముగా తెలియుచునే యున్నది. ప్రభుత్వమువారి ప్రతిపాదనముల నన్నిటిని మేము ప్రతిఘటింపనెదము. మాకొప్పు అపజయము కలుగవచ్చును. కాని దానినిమేము లక్ష్యపరచేయము. ప్రజలిట్టి దుస్థితియందుండగా, తమతోడి మానవులయెడలను తమనియోజకవర్గములయెడలను నిర్వర్తింపవలసిన ధర్మమును విడనాడి స్వలాభమునకై మంత్రివర్గము వారికితోడ్పడు వారిపేర్లు ప్రపంచమునకు తెలుపగోరుచున్నాను.

కలకత్తాలో క్షుధార్తులు

కలకత్తా, ఆగస్టు 31:—

నేడు కొంచెలు ఆసుపత్రిలో 89 మంది చనిపోగా ఆసుపత్రిలో 46 మందికి క్షుద్బాధితులను చేర్చారు. నేడు కొంచెలు ఆసుపత్రిలో 11 మందిన్నీ, బెహాలా ఆసుపత్రిలో 12 మందిన్నీ చనిపోయారు. నేడు కొంచెలు ఆసుపత్రినుంచి 12 మందినీ, బెహాలా ఆసుపత్రినుంచి 18 మందినీ యిళ్లకు పంపేశారు.

గఫూరుఖానుగారి సంపూర్ణారోగ్యము

పెషావరు, ఆగస్టు 31:—

సరిహద్దురాష్ట్రములో చెరసాలల మంత్రిగా వున్న ఖాను సమింజనుఖానుగారు నేడిలాను పక్క ప్రకటన చేశారు:—చెరసాలలో వున్న ఖాను అబ్దుల్ గఫూరుఖానుగారున్ను మహమ్మదు యూసఫుఖానుగారున్ను యిప్పుడు సంపూర్ణమైన ఆరోగ్యమును కలిగి వున్నారు, అని నిన్న చెరసాలల ఇన్‌స్పెక్టరు జనరలు తెలియజేశారనిన్నీ, అయినప్పటికి లేపు తాను చెరసాలకు వెళ్లి ఖాను అబ్దుల్ గఫూరుఖానుగారిని స్వయంగా చూస్తానన్నీ, చెరసాలలమంత్రి యీవాళ ప్రకటించాడు.

రాజకీయ ఖైదీలను చూడడానికి అనుమతి

పూనా, సెప్టెంబరు 1:—

బొంబాయి ప్రభుత్వంవారు నిన్న సాయంకాలం ఒక పుత్తరువు చేశారు: బొంబాయి రాష్ట్రంలో చెరసాలలో రాజకీయ డిటెన్యూలుగా వుంచబడినవారిని వారి కుటుంబాలలోని వారు చెరసాలలకువెళ్లి చూసి వారితో మాట్లాడవచ్చును. ఈ పుత్తరువు బొంబాయి ప్రభుత్వంవారి ఉత్తరువు ప్రకారం డిటెన్యూలుగా వుంచబడినవారికి మాత్రమే వర్తిస్తుంది. వకటవ క్లాసువారిని నెలకొకసారిన్నీ, రెండవ క్లాసువారిని రెండు నెలల కొకసారిన్నీ వారి కుటుంబాలవారు చూసి వారితో మాట్లాడవచ్చును. తమ కుటుంబాలవారితో వుత్తర ప్రత్యుత్తరాలను జరపడానికి డిటెన్యూలకు యిచ్చినకరకు యిచ్చుబడిన హక్కు యీ కొత్త వుత్తరువువల్ల తొలగదు.

మహారుఖ్మాని మహారుఖ్మానితో పాటు యింటరును చేయబడిన భారత కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను వారి బంధువులు చెరసాలలకు వెళ్లి చూడగూడదు. వారితో మాటలాడగూడదు.

మూడు రాజ్యాల సమావేశం

ఇప్పట్లో జరుగకపోవచ్చు

వాషింగటను, సెప్టెంబరు 1:—

రష్యా బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రముల తరఫున స్టాలిను చర్చిలు రూజ్‌వెల్టుగార్లు ఒకచోట సమావేశమగుటకు బలయు సన్నాహములు జరుగుటకు కొంతకాలము పట్టవచ్చునని న్యూయార్కు టైమ్సు వ్రాసినది. యుద్ధానంతరం ప్రపంచంలో శాంతిని శాశ్వతముగా ప్రతిష్ఠించు కార్యములో పాల్గొనవలెనన్నను చర్చిలు స్టాలినులతో తత్సంబంధమగు ఒక కార్యక్రమమును చర్చించవలెనన్నను, రూజ్‌వెల్టుగారు ముందుగా అమెరికా సంయుక్త రాష్ట్రముల సెనేటు అనుమతి పొందవలెనని కొందరనుకొనుచున్నారు.

ప్రస్తుతం రష్యా బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రుల సమావేశము జరుగనున్నది. సమావేశం లండనులో జరిగినయెడల తాము లండనుకు ఇప్పుడు పోజాలమని అమెరికా సంయుక్త రాష్ట్ర విదేశాంగమంత్రియగు కార్డెల్ హల్‌గారు చెప్పిరి.

రష్యా అమెరికా సంయుక్తరాష్ట్రముల మధ్య సుముఖభావము లేదని పుట్టినవదంతులను ఖండించుచు అమెరికా సంయుక్త రాష్ట్ర విదేశాంగశాఖ వారి క్రిందిప్రకటన చేసిరి: "యూరోపులో ఇటలీసైనను ఇతర దేశములపైనను దండెత్తుటవల్ల ఏర్పడు పరిస్థితులను అందువల్ల ఏర్పడు రాజకీయస్థితిగతులను రష్యాప్రభుత్వమునకు వివరముగా తెలియజేయుచున్నాము. రష్యాసలహా గైకొనుచున్నాము."

ఇటలీ కోస్తాఫిరంగులపై మిత్రనావలదాడి

పీపావై మిత్రవిమానదాడి

లండన్, సెప్టెంబరు 1:—

రాడ్నె, సెల్సన్ అను మిత్రయుద్ధనావలు ఓరియన్ అను క్రూయిజరు 9 డిస్ట్రాయర్లు, మంగళవారం పగటివేళ ఉదయము ఇటలీ రెగ్గియో ప్రాంతమునగల కోస్తా ఫిరంగులమీద గుండ్లువేల్చి కొన్ని మంటలు రేపెను. కనీసం ఒక శత్రుఫిరంగి ధ్వంసమయ్యెను. యుద్ధబాటలయొక్క 16 అంకాలపై ఫిరంగులు మంటలు కురిపించాయి పెల్లాలో అగ్రమున కొన్ని శత్రుబారలు తెడిపోయిన స్థితిలోనుండెను. మిత్రనావలపై శత్రువు వ్రేల్చినగుండ్లు నష్టం కలిగింపలేక పోయెను.

విమానదాడులు సాగుచున్నవి

ఇటలీపై మిత్రవిమానాల దాడులు సాగుచునే యున్నవి. నిన్నరాత్రి మిత్రవిమానాలు పీసాయందలి శత్రులక్ష్యాలపై బెబ్బతీసెను. రైల్వేయార్డులకు ఒక విమానోత్పత్తి ఫాక్టరీకి బాంబుదెబ్బలు తగిలెను. అనేకమంటలు చెలరేగెను. పెద్దప్రేలుళ్లు సంభవించెను.

మధ్యరకం బాంబరు విమానాలు రోసెజా, కాలెంజెరోయందలి రైల్వేలను బాంబు చేసెను. నిన్నరాత్రి సెలెర్నో రైల్వేయార్డులు బాంబుదెబ్బలకు గురియైయెను. ఈ చర్యల్ల మూలమున 6 శత్రువిమానాలు నష్టమయ్యెను. మనవిమానాలలో రెండు తప్పిపోయెను.

కోవెన్ హేగెనుతో సంబంధం తెగతెంపులు

స్టాక్‌హోమ్, సెప్టెం 1:—

స్టాక్‌హోమ్‌లో నుండే అధికారవేష్ రాయబారం కోపెన్‌హేగెనుతో సంబంధం తెంచుకొన్నది.

రాయలసీమకు బియ్యం

375 బస్తాలు రవాణా చేయబడెను

సర్ విజయాగారి కార్యదర్శి శ్రీ పులిగడ్డ సుబ్బారావుగారిల్లా తెలుపుతున్నారు:—

సర్ విజయాగారి సంచారంలో రాయలసీమ నిధికిగాను బియ్యం రూపానవచ్చిన చిరాకులు రాయలసీమకు ఎగుమతి చేయ్యటానికి ప్రభుత్వం అనుమతి నిచ్చారు. అందువల్ల ఏలూరునుంచి మోతేగంగరాజుగారి ద్వారా 100 బస్తాలు, నర్సాపురంనుంచి శ్రీ జి. వంకటరెడ్డిగారిద్వారా 100 బస్తాలు, పాలకొల్లునుంచి శ్రీ బోళ్ల సుబ్బారావుగారిద్వారా 100 బస్తాలు గణపవరంనుంచి శ్రీ తుమ్మలపల్లి పీరభద్రరావుగారి ద్వారా 100 బస్తాలు రాయలసీమకు ఈ క్రింద తెలిపినవిధంగా ఎగుమతి అయినవి.

బళ్ళారి శ్రీ ప్రతాపగిరి వెంకటసుబ్బారావుగారిపేర, నంద్యాల శ్రీ రాజా పెదసుబ్బారాయుడు శ్రేష్ఠిగారిపేర మదనపల్లి శ్రీ ఎం. ఎ. పాపన్నగుప్తగారిపేరా 100 చొప్పున గుంతకల్లు శ్రీ ఎం. నేతురావుగారిపేర 75 బస్తాలు పంపబడెను. ఒకవారంరోజుల్లో ఇవి చేరగలవు. చేరినమీదట ఆయాసంఘాల క్షుధార్తులకు పంచబడును.

సర్ విజయా మద్రాసువచ్చారు

సుమారు వారంరోజులు ఉంటారు

నెల్లూరు, సెప్టెంబరు 2:—

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయాగారు లక్నోనుంచి నిన్నసాయంత్రం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసువచ్చారు. పురపెద్దలూ ముఖ్యస్నేహితులు కొందరు సెంట్రల్ స్టేషనులో స్వాగతం ఇచ్చారు. వారు దూరప్రయాణంవల్ల కొంచెం అస్వస్థతగా ఉన్నారు. అందువల్ల ఇక్కడ ఒకవారం పదిరోజులు ఉండి విశ్రాంతి తీసుకుంటారు. రాయపేట వుడ్‌ల్యాండ్సు హోటలులో బస చేస్తున్నారు. రాయలసీమ క్షామ నిధి లక్ష రూపాయలు పూర్తి చెయ్యటానికి ఇక్కడ ఉండి మిత్రులకు ఉత్తరాల ద్వారా వ్రాసి ప్రయత్నిస్తారు. తరువాత బొంబాయి వెళ్లి శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారితో కలిసి నిధిని వసూలు చేస్తారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారు నిన్న బెజవాడలో సర్ విజయాగారిని కలుసుకొని తెనాలిదాకా రైలులో ప్రయాణం చేసి బొంబాయి కార్యక్రమాన్ని గూర్చి మాట్లాడారు. అక్కడినుంచి వారు గుంటూరు వెళ్లారు. బహుశః పంతులుగారు 10 వ తేదీకి బొంబాయి వెళ్లవచ్చు.

సర్ విజయగారికి బెజవాడలో స్వాగతం

బెజవాడ, సెప్టెంబరు 1:—

మహారాజకుమార్ సర్ విజయానారు ట్రెయినులో మదరాసు వెళుతున్నారు. ఈ ట్రెయిను నేడు వుదయమున బెజవాడ రైలుస్టేషను ప్లాటుఫారంవద్ద ఆగగానే చాలామంది వారికి పుష్పమాలలను జేశారు. కొండా వెంకటప్పయ్యపంతులు, జి. వి. సుబ్బారావు, సి. ఎన్. రావు, ఎన్. సత్యనారాయణ, వి. ఎల్. శాస్త్రిగార్లు మొదలైన ప్రముఖులు చాలామంది స్టేషనుకు వచ్చారు.

సర్ విజయాగారు మదరాసు నగరంలో 15 రోజులవరకు వుంటారు. మదరాసులో వీరు యితర మిత్రులతో ఆలోచించి రాయలసీమనిధికి ధనమును సమకూర్చడమునకున్న జానిని పంచిపెట్టడమునకున్న నిర్ధారణయేర్పాట్లను చేస్తారు. వెంకటప్పయ్య పంతులుగారి వాళ్ళ సర్ విజయాగారితో ట్రెయినులో తెనాలివరకు వెళతారు. బొంబాయిలో యీ నిధికి ధనమును సమకూర్చడం కోసం వెంకటప్పయ్య పంతులుగారున్ను సి. ఎన్. రావుగారున్ను త్వరలోనే బొంబాయి వెళతారు.

తుంగభద్రాప్రాజెక్టు

సర్ విజయాగారు సంభాషణలలో ఈలా చెప్పారు:—

తుంగభద్రానది ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమలో మళ్ళీ కరువు పట్టనేపట్టదు. గనుక యిటుపైని ప్రభుత్వంవారి విషయంలో యెంతమాత్రం ఆలస్యం చెయ్యకూడదు. ఏదో కొంత ఫలప్రదమైనపనిని వీరి చెంతనే తప్పకుండ చెయ్యవలెను. రాయలసీమ కరువుసమస్యనుగురించి ప్రభుత్వంవారిప్పుడుకూడా మిక్కిలి ఆర్ద్రతగానే వుండడంవల్ల అధికమైన సంతాపంకలుగుతూ వున్నది. అయినప్పటికిన్నీ తాముగాక తమ సహాయులున్ను దీనినిగురించి సర్వశక్తులను వినియోగించి దీక్షతో పనిచేస్తూనే వుంటాము అని సర్ విజయాగారు చెప్పారు.

స్పెషల్ కోర్టుల తీర్పులు

ఆశాస్త్రీయము కాదని బొంబాయి హైకోర్టు నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 1:—

స్పెషల్ కోర్టుల ఆర్డినెన్సును రద్దుచేయుటకు ఇండియా ప్రభుత్వమువారు 1943-సం॥పు 19 వ ఆర్డినెన్సును జారీచేసియుండికి. యీ ఆర్డినెన్సు స్పెషల్ కోర్టులను రద్దుచేసెనుగాని సదరు స్పెషల్ కోర్టులు విధించిన శిక్షలు మాత్రము సక్రమమైనవని నిర్ణయించెను.

యీ ఆర్డినెన్సు క్రమమైనదికాదని చెప్పుచు 1942 సం॥పు రెండవ ఆర్డినెన్సు (స్పెషల్ కోర్టుల ఆర్డినెన్సు) ననుసరించి శిక్షింపబడిన 19 మంది బొంబాయి హైకోర్టులో హేబియస్ కార్పసు దరఖాస్తుల్ని పెట్టిరి. ఈ దరఖాస్తులను నేడు బొంబాయి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి, న్యా॥ కోకాట్, న్యా॥ రాజాధ్యక్షుగారలు కొట్టివేయుచు గవర్నరు జనరలు జారీచేసిన 1943 సం॥ పు 19 వ ఆర్డినెన్సు ఫెడరల్ కోర్టు నిర్ణయములను త్రోసిరాజు చేసెనను వాదమును తామెన్నటికిని అంగీకరింపజాలరని చెప్పిరి.

స్పెషల్ కోర్టుల శిక్షలను సక్రమమైనవిగా చేయుటకు జారీ చేయబడిన 1943 సం॥ 9 ఆర్డినెన్సు శాస్త్రీయమైనదా కాదా అను విషయమును కోర్టువారు విచారింపవలసియుండెను. ఈ ఆర్డినెన్సు సశాస్త్రీయము కాదనియు, ఫెడరల్ కోర్టు నిర్ణయములను త్రోసిరాజు చేయునదిగా నుండెననియు దరఖాస్తుదార్లపక్షమున వాదింపబడెను.

కోర్టువారి తీర్పు

తీర్పులో శ్రీ॥ న్యాయమూర్తి ఈ క్రింది విధముగా చెప్పెను:—

ఈ సందర్భమున కలకత్తా హైకోర్టువారు ఒకతీర్పు చెప్పియుండిరి. 19 వ ఆర్డినెన్సునందలి నూతన్ద్ర సెక్షనుద్వారా అపీలు చేయుటకు లభించు అధికారము కేవలము నామమాత్రమైనదని కలకత్తా హైకోర్టువారు వెలిబుచ్చిన అభిప్రాయముతో నే నేకీభవింపజాలను. న్యాయసమ్మతముగా నేర్పరుపబడిన కోర్టులు విధించు శిక్షలను సక్రమమైనవిగా చేయు ఆర్డినెన్సు భారతశాసనసభవారి అధికారముల క్రిందికివచ్చునా, రాదాయను విషయము ప్రస్తుతము విచారణీయము. ఇట్టి ఆర్డినెన్సు 1935 సం॥ పు ఇండియా ఆక్టు 7 వ సెక్షన్యూలువందలి పట్టి క్రిందికి వచ్చునాయను విషయముపై యిది ఆధారపడియుండును. ఈ ఆర్డినెన్సు క్రిమినల్‌లా, క్రిమినల్ ప్రొసీజరుకోడ్లు అను శిక్షక క్రింది కంకంటెంటిస్టులో ఒకటి, రెండవ విభాగముల క్రిందికి వచ్చునటు నిస్సందేహము. కనుక ఆర్డినెన్సు క్రమమైనదనియు, గవర్నరు జనరలు అధికారముక్రిందికి వచ్చునదనియు మద్రాసు, పాట్నా, హైకోర్టులగు గావించిన నిర్ణయముతో నే నేకీభవించుచున్నాను.

సగరంలో పంటచెరకు

నెల్లూరు, ఆగస్టు 2:—

మదరాసులో పంటచెరకు లభించుట చాల కష్టంగానుంది. ఇకముందు చవుకధరకివిని లభించుట కష్టమనియు, అదికధరనే తెప్పించుటకు ఏర్పాటులు చేయబడుచున్నదనియు తెలియుచున్నది. ఉన్నపరకును అందరికి సరిసమానంగా పంచిపెట్టుటకును, పడవలపై సముద్రంపైని యెక్కువ తెప్పించే యేర్పాటులు చేయుటకును కలక్టరుగారు తమ కచేరీలో యెక్కువ సిబ్బందిని కోరియున్నారనియు, ప్రభుత్వంవారామోదించి శిబ్బంది నివ్వగానే పంచియేర్పాట్లు జరుగగలవనియు తెలియుచున్నది.

వేలం నోటీసు

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా కోర్టులో

E P. 48 of 40. O.S. 32 of 35 on the file of Sub-Court, Ellore.

Between

వాది:— శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులుగారు.

and

ప్రతివాదులు:—భూపరాజు రామకృష్ణ దుర్గప్రసాదరావు వగయిరాలు.

ఈ దినమ పెడ్యూలు దాఖలా స్త్రీరాస్తులు పశ్చిమ గోదావరి జిల్లా కోర్టువారివలన 20-9-48 తేదీని 10 గంటలు లగాయతు యీ నెంబరు దాఖలా లెణఖాబాకీ రాబట్టుకొనుటకు వేలము జరుగును.

వేలము కాబోవు ఆస్తులు పెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా యేలూరుతాలూకా తిరుగుడు పాలెము.

నెం	యీనాం లేక జిరాయితీ	మెరక లేక పల్లం	రివిజన్ సర్వే	విస్తీర్ణం	కిమ్మతు రు. అ. పై.
(1)	జిరాయితీ.....	పల్లం	.....286/1	5-31	2124-0-0
(2)	యీనాం	పల్లం	.....331/2	2-33	932-0-0
(3)	జిరాయితీ.....	మెరక-పల్లం	.....295/1	0-35	118-0-0
(4)	జిరాయితీ.....	మెరక-పల్లం	.....296/1	2-37	813-0-0
(5)	జిరాయితీ.....	మెరక-పల్లం	 281	0-82	328-0-0
(6)	యీనాం	మెరక-పల్లం	.....180/3	3-90	1365-0-0
(7)	యీనాం	మెరక-	.....193/2	4-72	708-0-0
(8)	జిరాయితీ.....	పల్లం	.....374/2	1-17	468-0-0
(9)	జిరాయితీ.....	మెరక-పల్లం	.....294/1	2-17	725-0-0
...	.....	...	.....294/2	1-41	500-0-0
(10)	యీనాం	మెరక-పల్లం	.....295/4	0-24	85-0-0
(11)	యీనాం	పల్లం	 375	4-26	1700-0-0

మోచర్ల వియ్యన్న, అడ్వొకేట్.

బైనిన్ అమారాసేవించుటకు ముందు

తరువాత

శక్తి, సామర్థ్యములు క్షీణించినప్పుడు, అలసట చెందినప్పుడు, నీరసముగా నున్నప్పుడు బైనిన్ అమారాకు మించిన బలవర్ధక ఔషధము మరొకటి లేదు. అది శక్తి సామర్థ్యములను కలుగజేసి శరీరమునకు, ఉత్సాహమును, సుఖమును, ఆరోగ్యమును చేకూర్చును.

తయారుచేయువారు:

అలెన్ & హాన్‌బరీస్ లిమిటెడ్

క్లయివు బిల్డింగ్స్, కలకత్తా.



నీరసమునకు
బైనిన్ అమారా

BA4.1.39

కుష్ఠు, బొల్లి వైగెరా

మేహముచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స; క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

రూ 60,000 ల ఆధరణాలు

యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియుటకి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు. ఒకజత చెవిపోగులు ఒకజత ఫ్యాన్సీగాజులు, 2 ఉంగరాల సెటును, శర్దింపును తీసివేసే లోపల వ్రాసుకునేవారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలుబంగారంవలె వుండి, అసలు బంగారముతో కలుపుకుంటి. బొమ్మలుగల క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION,
PUTLIGHAR, AMRITSAR.

RANIPEN

RANIPEN
SALES ASSOCIATION

ఆధిక్యత

చూపులకు అందమూ,
ధారణ యోగ్యత,
మన్నిక, గట్టితనమూ

సౌందర్యమును
పెంపొందించుటలో సాటిలేని

అరవిందీ
పరింగు లు
ప్లీట్లు లు

మంచి వస్త్రములు కొనగ
లందులకు ఈ మార్కు
గమనించండి

AV. 4

పొగాకు ధరను ప్రభుత్వం నిర్ణయించాలి

వాణిజ్యసభ్యునకు పొగాకు వర్తకుల విజ్ఞప్తి

(మా విలేఖరులవద్దనుండి)

బెజవాడ, సెప్టెంబరు 1:—

ఇండియా ప్రభుత్వపు సప్లయిశాఖా మెంబరు అసు సర్ వి. రామస్వామి మొదలియారు గారు నేటి సాయంకాలం బెజవాడ మీదుగా పోవుచుండగా తెనుగుజిల్లాల పొగాకు వర్తకులును గుంటూరుజిల్లా పొగాకు వర్తక సంఘ ప్రతినిధులును ఒక రాయబారవర్గముగా వచ్చి బెజవాడ స్టేషనులో వారితో కలసి తొని యీక్రింది విషయములను విన్నవించుకొనిరి:—

వర్జీనియా పొగాకును ఇచ్చట దేశమునుండి ఎగుమతిచేయరాదని ఇండియా గవర్నమెంటువారు కొంతకాలము క్రిందట నిషేధించియుండిరి. ఆటుతర్వాత ఇండియా గవర్నమెంటువారు ఆ నిషేధమును తొలగించుటకు అంగీకరించినను, ఇంగ్లాండులో పొగాకు దిగుమతి కారాదని ఇంగ్లాండు ప్రభుత్వం నిషేధించెను. అందువల్ల ఇచటి పొగాకు వర్తకులందరును తమ పొగాకును, ఇచట వ్యాపారంచేయుచున్న ఆంగ్లేయ వర్తకసంఘమును ఇంపీరియలు లీఫ్ టొబాకో కంపెనీవారికి మాత్రమే అమ్మవలసిన వారగుచున్నారు. ఈ పొగాకు కంపెనీవారు సరియైన సరసమైన ధరయిచ్చి కొనుటలేదు. వ్యాపారమంతా వారొక్కరి యిష్టానుసారం జరుగుచుండి. కనుక రబ్బరు విషయంలోవలె నిన్నీ విషయంలోను గవర్నమెంటువారు సరళను నిర్ణయించిన విధంగానే పొగాకు విషయంలో కూడా గవర్నమెంటువారొక న్యాయప్రమాణమైన ధరను నిర్ణయించాలి. ఆ ధరకే వర్తకులు అమ్మవలెనన్నీ, ఆ ధరకే పొగాకు ఫ్యాక్టరీలు ఆసాములు కొనవలెనన్నీ నిర్బంధించవలెను. లేనియెడల వర్తకులు చాలా కష్టనష్టముల పాలగుదురు.

ఈ విజ్ఞప్తికి రామస్వామి మొదలియారు గారిట్లు జవాబు చెప్పిరి:—

ఈ వ్యవహారము విషయము నా వశముండు విషయముకాదు. కాని యీ విషయములను నే వ్యాపారశాఖాసభ్యునకు నివేదిస్తాను. మీరుకూడా ఇండియా ప్రభుత్వ వ్యాపారశాఖాసభ్యుని సందర్శించి యీ విషయములను వివరించవలెను.

గుంటూరు పొగాకుసంఘం

గుంటూరు, ఆగస్టు 31:—

గుంటూరులోని ఇండియను పొగాకు సంఘం జనరలు బాడీసభ నేడు సాయంకాలము జరిగినపుడు గుంటూరు ఫ్లాక్యూర్డు వర్జీనియా పొగాకు లండనుకు ఎగుమతిచేసే పైన్సులు రద్దు చేయుటవలన చాలనష్టం కలుగుచున్నదనియూ కావున అ రద్దుచేసి ఉత్తరువులు తీసివేయుటకు బ్రిటిషు బ్రోకరుబోర్డుతో కలిసి తన ప్రయత్నం చేయవలసిందిగ కోరుచు తీర్మానించిరి. ఈ సంఘాన్ని దక్షిణఇండియా వాణిజ్య సంఘంతో చేర్చుటకు నిశ్చయించిరి. ఇండియను కేంద్ర పొగాకు సంఘం మదరాసులో స్థాపించు ప్రభుత్వం వారి కోరిరి.

కృష్ణామండల గ్రామోద్యోగుల సభలు

బెజవాడ, ఆగస్టు 29:—

బెజవాడ తాలూకా గ్రామోద్యోగుల సంఘ తృతీయ వార్షికసభ శ్రీ కొయ్యూరి హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతలను, కృష్ణామండల గ్రామోద్యోగుల సంఘ వయోవృద్ధ వార్షిక సభ, శ్రీ భట్ట కుమారస్వాములుగారి అధ్యక్షతను 28-8-43 వ తేదీన బెజవాడలో జయప్రదముగా జరుపబడినవి. కార్యనిర్వాహకవర్గ యెన్నికలు జరిగినవి. తాలూకా సంఘమునకు చిరుకూపాటి బాలచంద్రశేఖరరావుచౌదరిగారిని అధ్యక్షులుగాను దేవరపల్లి సీతారామరావుగారిని ప్రధాన కార్యదర్శిగాను, జిల్లా సంఘమునకు భట్ట కుమారస్వామిగారిని అధ్యక్షులుగాను, శ్రీ కొయ్యూరు హనుమంతరావుగారిని ప్రధాన కార్యదర్శిగాను యెన్నుకొనిరి.

ముద్దనూరు ఫిర్కాలో క్షామపనులు-కలెక్టరు ఉత్తరువు

కడప, ఆగస్టు 30:—

జమ్మలమడుగు తాలూకాలో ముద్దనూరు తాళ్లప్రొద్దుటూరు ఫిర్కాలలోను, పులివెందుల తాలూకాలో సింహాద్రిపురము, లింగాల, తొండూరు ఫిర్కాలలోను అనేక మంది వ్యవసాయకూలీలు పనులులేక అనంతపురంజిల్లా తాటిపత్రి తాలూకాలో జరుగుచున్న క్షామనివారణ పనులకై పోవుచున్నారని జిల్లా కలెక్టరు గారికి వదలబడియు. పూర్తి మిచ్చికోగారికి తెలియజేయవలసినదని కోరుచు వారికి వ్రాయబడియు. పూర్తి వివరాలు ఉచితం.

గుంటూరు జిల్లా విమలకొండ తాలూకాలో కలుపు

ఇనదనానికి విపరీతనువు ఉన్నది. కొనుక్కొడానికి సహితము కాన్వలు దొరకడంలేదు. ప్రజలు ఆకలిబాధను సహించలేక దోమలుగుడం, ఓబన్నగాలెం గ్రామాలలో గింజవున్న యిండ్లబడి దోచుకున్నారు. వినుకొండలో బైళ్ళప్రముఖులు చందాలు వేసుకొని చౌకఅంగడి పెట్టి రూపాయకు రెండు మూడికల సోలెడు బియ్యాన్ని సప్లయి చేయుచున్నారు. ఆ రోజుకొకరోజు నెయ్యడానికి పనులులేక, చౌకఅంగడిలో కొనుక్కొనడానికి డబ్బులేక ఆకటిచే అల్లాడుచున్న వీరులు ఎక్కువ వుచున్నారు. శ్రీ గోనసుంట్ల రామలింగయ్యగారు అరబస్తా రాగులు జావ కాయించి ప్రతిదినము 300 మందికి పైగా గడచిన 20 దినములనుండి జావపోయిస్తున్నారు.

రాజకీయఖైదీ విడుదల

రాజమహేంద్రవరము, ఆగస్టు 30:—

రాజమండ్రి తాలూకాకు చెందిన శ్రీ పులపు పోచయ్యగారిని వారి శిక్షాంతరము అల్లీపురముక్యాంపు జయిలునుండి ఆగస్టు 27 వ తేదిని విడుదలచేసిరి. నిన్న వారి స్వగ్రామమునకు వెళుకూ ఈ పట్టణము నిచ్చేసిరి.

ఆనారోగ్యముగా నుండుటచే శ్రీ పులుబూరి కోదండరామయ్యగారిని బళ్లారిలో నున్న కానికోరియను జయిలునకు మార్చిరని తెల్పిరి.

పులివెందులలో అరెస్టు

కడప, ఆగస్టు 31:—

పులివెందుల వాస్తవ్యులైన శ్రీ పి. చెంకటరెడ్డిగారు (కమ్యూనిస్టు) రాజద్రోహకరములగు కరపత్రములు కలిగియున్నారను నేరము క్రింద ఇండియా రక్షణ చట్టము క్రింద అరెస్టు చేయబడి జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారి వద్ద విచారణకై జమ్మలమడుగునకు కొనిపోబడిరి.

శ్రీ॥ శ్రీ॥ జి. ఆనందరావుగారు

రాజమహేంద్రవరము, ఆగస్టు 30:—

విశాఖపట్టణము కోనలవిలాస్ ప్రొప్రయిటరులగు శ్రీ జి. ఆనందరావుగారు యీనెల 23 తేదిని 58 వ ఏట చనిపోయిరి. 1942 ఇరవయ్యవ ఏటలో స్వంతపొయ్యి ఖర్చుపెట్టి అనేకకంచలమందికి అన్నదానమును చేసిరి. వీరు శ్రీ జి. వరదరావుగారి సోదరులు.

బందరు పురపాలకసంఘ పరిపాలన

జిల్లాకలెక్టరు రిమార్కులు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, ఆగస్టు 29:—

బందరు మునిసిపలు కౌన్సిలువారి పక్షిన్న సాయంకాలము వైసుచైర్మన్ గారైన శ్రీ వి. యస్. భీమరాజు పంతులుగారి అధ్యక్షతను జరిగెను.

1942-43 సంవత్సరమునకు మునిసిపాలిటీ పరిపాలన రిపోర్టుపై జిల్లా కృష్ణాకలెక్టరుగారి రిమార్కులు చేయుచూ, పట్టణములోని గాలి లేమక, గోడ్లపిత్తి బాగుండలేదనియు, పాయఖానాలు లేనియిండ్లకు పాయఖానాలు కట్టించుకొనునటుల ప్రజలపై పబ్లిక్ హెల్తుచట్టము అమలుజరుపవలెననియు సూచించిరి. పన్నులవసూళ్లు చాలా తృప్తికరముగా యున్నవనియు, పాఠశాలలకు పెద్దలుకడు నడుస్సుగల్గిన బాలికలకు ప్రస్తుతమున్న విద్యాబోధకార్యముల హెచ్చుచేసి వయస్సు వచ్చి విద్యనభ్యసించకుండా వున్న బాలికలసంఖ్య తగ్గించాలనియు, మార్కెటు ఇంప్రూవుమెంటుకు నోగడ కౌన్సిలువారు చేసిన విధానమును ఎగ్జిక్యూటు చేయాలనియు సూచించిరి. కౌన్సిలర్లకు, వైస్ చైర్మన్‌కు, కమీషనరుకు, అవిశ్వాసభావము యుండుటేగాక కౌన్సిలుకు ప్రజలకు అవిశ్వాసభావమున్నదనియూ తెల్పిరి.

గుంటూరులోని శారదా నికేతనమునకు 50 రూపాయల విరాళమును సభవారు మంజూరుచేసిరి. మునిసిపలు ఏరియాలోయుండి గ్రామత్తగా సాగుకువచ్చిన భూములపై మునిసిపాలిటీవారు ప్రభుత్వమువిధించిన మెట్టశిస్తు లేక తరములో పదవవంతు వున్నల గ్రామవసూలు చేయాలని సభవారు తీర్మానించిరి. స్థానికజాతీయ కళాశాలవారిచేత నుండి మునిసిపాలిటీవారు ప్రభుత్వమువిధించిన మెట్టశిస్తు లేక తరములో పదవవంతు వున్నల గ్రామవసూలు చేయాలని సభవారు తీర్మానించిరి. స్థానికజాతీయ కళాశాలవారిచేత నుండి మునిసిపాలిటీవారు నిర్వహించవలెనా లేక ఆంధ్రనేషనల్ టెక్నికల్ కంపెనీవారికి గాని, మరియితరులకుగాని ట్రాంసుపరు చేయగలెనను విషయము చాలానేపు చర్చజరిగి తర్వాత వాయిదా వేయబడెను.

రాయలసీమ క్షామనిధి

శ్రీ హరిసర్వోత్తమరావుగారి విజ్ఞప్తి

మర్కాం రేపల్లె, ఆగస్టు 27:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం అధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

దుర్భరక్షామ పీడితులకు సాయపడనీ పోదములగోడు కనిపెట్టి క్షామనివారణనిధి ఆరంభించిన ఆంధ్రమహాసభాభాగ్యశులు శ్రీ విజయరాగారిని అభినందించుచు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారు చేసిన తీర్మానము ఇదివరలో పత్రికలలో ప్రకటితమయినది. మా సంఘకార్యదర్శి శ్రీ పాలూరి నాగభూషణంగారు మిత్రుల సహాయంతో రు. 7000-0-0 లకుపైగా వసూలుచేసి నవ్య భారతిద్వారా ఇచ్చటలో పంపినారు. గ్రంథాలయాల యందలులు ఆటవట వసూళ్లు చేసి పంపినారు. ఇకరత్రకూడ పని జరగనున్నది. ఆంధ్రదేశములోని గ్రంథాలయములవారందరుకూడ ఈ విషయమున నందు శ్రద్ధవహించి తమ శక్తికొలది వసూళ్లలో సహాయపడవలసినదని కోరుచున్నాము. ఉద్యోగతీరే ప్రయత్నము విఫలావకుండునను చేయవలసినదని వేడుకొనుచున్నాను.

గన్నవరం తాలూకా ఆహార మహాసభ

గన్నవరం, ఆగస్టు 29:—

ఈ నెల 29 వ తేదీన గన్నవరం బోర్డు హైస్కూలులో గన్నవరం ఆహారమహాసభ డాక్టరు ఘంటశాల సీతారామ శర్మగారి అధ్యక్షతక్రింద ప్రారంభించబడినది. పూర్వ సంపు అనంతరం సభ జరిగెను.

సమావేశములో అట్లూరు శ్రీమన్నారాయణగారు రాజనేని పిచ్చయ్యగారు కడియం కోటయ్యగారు మరికొందరు మాట్లాడిరి.

యీ దిగువవారు తాలూకా ఆహారకమిటీగా యెన్నుకోబడిరి:—

1. వెలివెల సీతారామయ్యగారు అధ్యక్షులు, 2. అట్లూరు శ్రీమన్నారాయణగారు కార్యదర్శి, మరి కొమ్మదియుంగు కమిటీ సభ్యులు.

చీరాలలో మిల్లు స్టాండర్డు గ్లాస్ ఆమ్యకం ఏర్పాటులు

చీరాల, ఆగస్టు 30:—

మిల్లు స్టాండర్డు (మోక) గుడ్డ అమ్ముటకు ఈ జిల్లాలో మునిసిపల్ పరిధులలోచేసిన ఏర్పాట్లుగాక తిరిగి తాలూకాలలో మునిసిపాలేతర ప్రదేశములలో మరికొన్ని సెంటర్సు ఏర్పాటుచేసి అట్టి సెంటర్సు చీరాల, బాపట్ల, పొన్నూరు, చేబ్రోలు పంచాయతీ గ్రామములలో పెట్టుటకు అధికారులు తీర్మానించిరి. సదరుస్థలములలో ఏజంట్లను ఏర్పాటుచేయుటకు అధికారులు ప్రయత్నించుచున్నారు.

బందరులో పాలు, పెరుగు నెయ్యికి కరవు

హెచ్చుధరలుఇచ్చినా మంచిసరకు గొరకడం లేదు

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, ఆగస్టు 26:—

బందరులో రెండుమాసములనుండి గ్రామీణ పాలు, పెరుగు, నెయ్యికి ధరలు పెరిగినవి. నెయ్యి పేరు 1 కి రూ 5-8-0 రూ 6 ల వరకు అమ్ముచున్నది. సరియైన సరకు కొరకడంలేదు. పట్టికు హెల్తు ఆర్టుక్రింద జేతివర్తులపై యిటీవలకాలీ సరకులను అమ్ముచున్నారని కేసులు పెట్టినవనియు, వాటి ఫలితముగా వర్తకులు దుకాణములలో నూనూలుగా చేతిని విక్రయించుటలేదని ప్రజలు ఆందోళనచేయుచున్నారు. పాలసప్లయిమాత్రే, శ్రీకృష్ణాయాదవ కోఆపరేటివు పాలసంఘం పనిచేస్తున్నది గాని వారు నిర్ణయించిన రేటు 0-5-0 చొప్పున అమ్మకరేటు పాలు 0-8-0 ల చొప్పున అమ్ముచున్నారు. సంఘంలోకూడా పాలువిరివిగా దొరకుట లేదు. నెయ్యి, పాలు, పెరుగు పట్టణంలో దొరకకపోయినప్పటికి పల్లెటూరులకు మాత్రమే అమ్ముచున్నారు. ఆ రోజుకొకరోజు నెయ్యి దొరకకపోవుటయేగాక, హెచ్చుధరలు పెట్టినప్పటికి మంచిసరుకు దొరకకపోవుటయేగాక, పనులు సప్లయిలు లేకపోవుట ప్రజల యిక్కట్టులు మరింత హెచ్చుతగ్గయినవి. వీటికి కారణములు పాడి పశువులు తగ్గుట, యితర ప్రాంతాలకు పశువులు రవాణాలు చేయబడుట. తవుడు దొరకకుండుట, కొన్ని పశువులు రోగములచే చచ్చుట యని తెలియుచున్నది.

సామర్లకోటలో కవిసన్మానం

సామర్లకోట, ఆగస్టు 29:—

ఆదివారము సాయంకాలం సామర్లకోటలో శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారికి వాణీ నాట్యమండలివారు మహాజన సమక్షమున సన్మానము చేసిరి. నాట్యమండలివారు రూ 116 లు, పౌరులు రూ 116 న కాకినాడ కళాశాలవిద్యార్థులు కొంతమొత్తమును సమర్పించిరి. జయపురము దివానుగారు సి.వి. రావుగారు శాస్త్రిగారికి కొంతమొత్తం కానుకగా సమర్పించినట్లు తెలిపిరి. కవిసార్వభౌము కృష్ణమూర్తి శాస్త్రిగారును, పెద్దాపురం పండితులును పద్యములను శ్రీ వేదులవారిని ప్రశంసించిరి.

వినుకొండలో కలుపు

వినుకొండ, ఆగస్టు 30:—

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో కలుపు దినదినానికి విపరీతనువు వున్నది. కొనుక్కొడానికి సహితము కాన్వలు దొరకడంలేదు. ప్రజలు ఆకలిబాధను సహించలేక దోమలుగుడం, ఓబన్నగాలెం గ్రామాలలో గింజవున్న యిండ్లబడి దోచుకున్నారు. వినుకొండలో బైళ్ళప్రముఖులు చందాలు వేసుకొని చౌకఅంగడి పెట్టి రూపాయకు రెండు మూడికల సోలెడు బియ్యాన్ని సప్లయి చేయుచున్నారు. ఆ రోజుకొకరోజు నెయ్యడానికి పనులులేక, చౌకఅంగడిలో కొనుక్కొనడానికి డబ్బులేక ఆకటిచే అల్లాడుచున్న వీరులు ఎక్కువ వుచున్నారు. శ్రీ గోనసుంట్ల రామలింగయ్యగారు అరబస్తా రాగులు జావ కాయించి ప్రతిదినము 300 మందికి పైగా గడచిన 20 దినములనుండి జావపోయిస్తున్నారు.

యుద్ధపత్రాలు కొనవలెనను ఉపపాదన

తెనాలి మున్సిపాలిటీ సంఘంలో చర్చ

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, ఆగస్టు 31:—

తెనాలి పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము నిన్నటిరోజు సాయంత్రం జనాబ్ అబ్దుల్ వాహాబ్ సాహెబ్ (వైస్ చైర్మన్) గారి అధ్యక్షతను జరిగినది.

జనరల్ ఫండ్సునుండి రు 1000 లు, డ్రైనేజి ఫండ్సునుండి రు 70,000 లు, జనరల్ ప్రావిడెంటు ఫండ్సు నుండి రు 9000 లు తీసి, డిఫెన్సు నేవింగ్సు బాండ్సు కొనవలసినదిగా జనాబు అబ్దుల్ అజీజ్‌ఖాను సాహెబుగారు మరి పది మంది సభ్యుల సంతకములతో వచ్చిన తీర్మానము చర్చకు వచ్చెను. శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణ చౌదరిగారు జనరల్ ఫండ్సునుండి తీసికోవలసిన 1000 లు వదలు కొని మిగతా డ్రైనేజీఫండ్సులోని 70,000 రూపాయలును, జనరల్ ప్రావిడెంటు ఫండ్సు నుండి 9000 రూపాయలును మొత్తం రు. 79,000 లకు యుద్ధపు ఋణపత్రములు కొనవలసినదిగా తీర్మానమును ప్రవేశపెట్టిరి. తీర్మానమునకు అనుకూలంగా కొందరు ప్రతికూలంగ కొందరు మాట్లాడిరి. తీర్మానము వోటుకుపెట్టబడెను. అనుకూలముగా 9 మంది సభ్యులును, ప్రతికూలముగా 9 మంది సభ్యులును వోటుచేసిరి. అధ్యక్షులు తమ కొట్టింగువోటును ప్రతికూలముగా యిచ్చినందున 10 వోట్లతో తీర్మానము వోడింపబడెను.

చీరాల

ఆగస్టు 30:—నిన్న ఈ పూరి పోలీసువారు చీరాల మార్కెట్టులో యున్న నాల్గు మూరగాయల దుకాణములు నాలుగు మాంసపు దుకాణములు శోధించి తప్పడు త్రాసులు, రాళ్లు పట్టుకొనిపోయిరి. ఆ దుకాణదారులమీద సబ్‌మేజస్ట్రేటువారి కోర్టులో ఐ. పి. సి. 245, 246 సెక్షనుల క్రింద కేసులు పెట్టిరి. పైదుకాణదారులలో కొందరు స్త్రీలుగూడ కలరు.

మదరాసు రేడియో

(3-9-1943 శుక్రవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 వికార్డులు. 8-30 నుండి 9-0 ఇ. ఆర్ దేశకన్.

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం 1-40 రికార్డులు. 2-10 శారదా రాజధూషణం 2-45 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-0 రికార్డులు. 6-30 సి. హెచ్. వి కామేశ్వరశర్మ (వీణ) 6-15 రికార్డులు. 7-0 నిరుడు యీరోజు-మిత్రదేశాలు సాధించిన విజయాలగూర్చి తెలుగులో శ్రీ పిఠాపురం మహారాజావారి ప్రసంగం. 7-45 యుద్ధ చతుర్థ వార్షికోత్సవం గవర్నరుగారి ప్రసంగం. 8-30 గో॥ డా॥ సర్ సయ్యద్ సుల్తాన్ అహ్మద్ గారి ప్రసంగం. 8-45 నవలక్ష్మి 10-0 నుండి 10-30 శారదా రాజధూషణం.

(60.98 మీ) ఉ. 7-40 తెలుగువార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) మ 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(60.98 మీ) రాత్రి. 9-30 నుండి 10-30 పాణ్యం సీతారామ భాగవతులచే తెలుగులో శమంతకోపాఖ్యానం హరికథ.

మదరాసు ధరలు

పేరునెవగ

మద్రాసు, సెప్టెంబరు 2:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పక్వ	ఆఫీసురకం	
,, ,, ,,	84-0-0	87-0-0
,, బజారుధర ,,		93 0-0
కేరు సెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	160-0-0
ఎక్స్ పెల్లర్		166-0-0
తెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-12-9
అముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు		
పరీ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం		190-0-0
వక్కర		
కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 2 — 1-0 గం.

పవరను 1-కి	(బోపు ధర)	51-2-0
పవరను 1-కి	(విల్లర ధర)	51-4-0
పెట్లా బంగారు	(తులం)	71-0-0
గోల్డు మూసా తులము 1-కి		70-4-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	115 8-0
వెండి తులం 1-కి		1 8 0

R.

మద్రాసు సిటీలో రేషనింగు ప్రారంభం

1943 సెప్టెంబరు 5-వ తేదీ

రేషనింగు ప్రకారం మీకు యిచ్చేబియ్యం యెంత?

2 మొదలు 12 యేండ్ల లోపు వయసు గల బిడ్డకు.	యిచ్చేది	పచ్చిబియ్యం గాని ఉప్పుడు బియ్యం గాని రోజుకు 1½ ఆళాకులు.
12 యేండ్లు పైబడిన మనిషికి	యిచ్చేది	పచ్చిబియ్యం గాని ఉప్పుడు బియ్యం గాని రోజుకు 2½ ఆళాకులు.

దీర్ఘరోగ బాధితులకు

దివ్యమైనఅవకాశం

ఉత్తమమైన ఔషధసలహా ఉచితము

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని శాంతో విశ్వనాథ, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్టర్డు నెం. 6001, కలకత్తా) వీరు తి 20-8-43 లగాయతు 5-9-43 వరకు సికింద్రాబాదులో నుండి ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటలవరకు, సాయంత్రం 4-30 నుంచి 7 గంటలవరకు కింగ్సువే నెం. 3408 మెసర్సు శారదాస్టోర్సు ఆఫీసునందు రోగుల కందరికి ఉచితంగా ఔషధ సలహా కొసంగుదురు.

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా ఫరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయూవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములను వాడినచో, మీరు తప్పక గుణమగుదురు. మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు:

డాక్టరు జోగేశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం.సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢాకా.

బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు

ఆంధ్ర, దత్తమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు

రేపల్లె (గుంటూరు జిల్లా)

చెన్నపురిలో 15 విక్రయస్థలములు. ఇండియా అంతట వ్యాపారము!

Truthful READY MADE CLOTHES

ఈ గుర్తు శ్రేష్ఠతకు గ్యారంటీ! వెలలు సరసము.

ఆకర్షణీయమగు అందమునకు-ట్రూత్‌ఫుల్ రెడీమేడ్ దుస్తులు!

ట్రూత్‌ఫుల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.

వసంతకుసుమాకరము

మధుమేహము, రాచపురుగులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

మరణించినవారితో మాట్లాడుట

మృతినొందిన మీ బంధుమిత్రులతో మాట్లాడవచ్చును. వారి సహాయంతో మీకోరికలను నెరవేర్చుకొనండి. వివరాలు ఉచితం. జాబులు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE 1(2-111)

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ టేనరీరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు పబ్లిక్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి

యిన్యూచేయబడి చందా వేయ.

బడిన మూలధనము రు. 60,00,000

చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336

రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ఈ నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
సెక్రటరి.



కత్తిపోట్లవలె నొప్పులు

ఏపని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్సు ఓరియంటల్ బామును వాడినంతనే మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారు రుపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్ ఓరియంటల్ బామ్

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
1168

ఆయుర్వేదభూషణ, కీటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అరిగణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర లైబ్రేరియన్ పేరు తెలుపుచెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిరి

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. : : Tele: 'OVERMATCH'

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నెవ్వెంబరునెలలో రాయలసీమ పర్యటనము సల్పుదురు. కడపజిల్లాలో ప్రారంభం. ప్రోగ్రాం త్వరలో వెలువడును.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు.సొస్టు.యా॥గోదావరి

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేట్లాగు ఉచితము.

యుద్ధ కార్యాల ప్రదర్శనం

గవర్నరుగారి ప్రారంభోపన్యాసం

మదరాసు, సెప్టెంబరు 2:—

మదరాసులో ఏర్పరుచబడిన యుద్ధ కార్యాల ప్రదర్శనము ప్రారంభోత్సవమును నిన్న గవర్నరు సర్ ఆర్థరుహోప్ గారు జరిపిరి. దీనిని కమాండరు ఎల్ పాఫీ గారు గవర్నరు దంపతులకు స్వాగత మొసంగి, కాలీయ యుద్ధరంగంవారు ఏర్పరచిన పథకాలకు గొంపాయిరి.

గవర్నరుగారి వ్రసంగము

గవర్నరుగారు ప్రారంభోపన్యాసమునందు యీ ప్రదర్శనము బ్రిటిషు సామ్రాజ్య పుయుద్ధ ప్రదర్శనము లన్నింటిలోకి పెద్దదగుటయు, ఢిల్లీలో ప్రారంభమై బొంబాయి, బెంగుళూరు, తిరుచునాపల్లి తిరిగి మదరాసు వచ్చి దరియు లక్షలకొలది ప్రజలు దీనినపుడే చూచిరనియు తెలిపిరి.

ప్రజలలో సైనికేతరులకు ఆధునిక యుద్ధ పద్ధతులు ఎట్లుండునో తెలుపుటకును వారి బంధుమిత్రులు యుద్ధరంగాలలో యెట్లు పనిచేయుచున్నారో తెలుపుటకును ఇది ఉద్దేశింపబడినది. అంతేకాక వ్యవసాయ ప్రధాన్యతగల యీదేశం యుద్ధసమయంలో ఎంత త్వరగా పరిశ్రమలను అభివృద్ధిచేయగలదో దీనివలన తెలియగలదు. ఈ పరిశ్రమలు యుద్ధానంతరం గూడ ఉపయుక్తంగ నుండగలవు.

ఈ ప్రదర్శనంలో ఆదర్శనీయ మనపాలము, పురము కట్టబడినవి. అది చూచి భూస్వాములు, ధనికులు మున్ముందు లాభం పొందగలరు.

ఈ రాష్ట్రవాసులు ధనం మిగిల్చి యుద్ధ కార్యాలకై వినియోగింపబడు డిఫెన్సుబుణ పత్రాలు ఎక్కువగ కొనవలెను.

యుద్ధనిధి యివ్వడంలో యీ రాష్ట్రం అన్నింటిని మించినది. ఈ బుణపత్రాలు యీ సంవత్సరాంతంలోగా 10 కోట్లుకొని విజయానికి తోడ్పడవలెనని కోరిరి. ఈ ప్రదర్శనంతో మదరాసు పేరిట ఒక యుద్ధ కార్యాలయం పేరు బాగుండునని సూచించిరి. యీ సందర్భమున గవర్నరుగారు వివిధ యుద్ధనౌకాదళాలను తెలిపిరి. టార్పెడో కాక 20 లక్షలు పైగా స్వీపరు 20 ల డిస్ట్రాయరు 60 ల క్రూయిజరు 2½ కోట్లు బాటిలుషిపు 10½ కోట్లు.

యుద్ధగతినిగూర్చి చెప్పుచు మిత్రమండలివారు గత రెండుమాసములలో అన్నిరంగాలందు గెలుస్తున్నారనియు, పురోగమనం కాదులు ప్రారంభించిరనియు, 1918 సం॥లో జరిగినటువంటి సంధి యీ సంవత్సరంలోగా కాకపోయినా, ఆ తరువాతనైనా జరుగగలదనియు అంతవరకు విరామం లేని యుద్ధ కృషిచేయాలనియు అందరిని కోరిరి.

తరువాత గవర్నరుగారు ప్రదర్శనశాలన్నిచూచి, టాంకుయుద్ధంచూచి, 7 గ. క్షబువాలా పతిగారు యేర్పాటుచేసిన భరతనాట్య (టాప్లో) నృత్యము చూచిరి.

కాంగ్రెసు సేవకుల కర్తవ్యం

దేశభక్త వెంకటప్పయ్య పంతులగారి ఉద్బోధ

రాష్ట్ర ప్రచారమును కొనసాగింపవలెను

గుంటూరు, ఆగస్టు 31:—

దేశమునందలి ఆర్థికదుస్థితిని తొలగించుటకు కాంగ్రెస్ వాదులందరు తోడ్పడవలెనని కోరుచు మద్రాసు ఎసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శియగు దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ప్రజల సహాయార్థము ప్రతి పట్టణమునందును, ప్రతి గ్రామమునందును కాంగ్రెస్ వాదులు సంఘముల నేర్పరుపవలెను. ప్రతి యింటికివెళ్లి ద్రవ్యము, ధాన్యము వసూలు చేసి పనిచేయలేని వీరవారికి పంచిపెట్టవలెను. దృష్టకార్యములకు పనులు చూపవలెను.

బట్టలధర విపరీతముగా పెరిగిపోవుట చేతను, బట్ట దొరకకపోవుటచేతను ప్రస్తుత సమయమున చాలా గ్రామములలోను, పట్టణములలోను ప్రజలు నూలువడుకుట కారంభించియున్నారు. కాని ప్రత్తి, ఏకుచు చాలినంతగాలేవు. ప్రత్తిని పరిశుభ్రముచేయువారు, తయారైన నూలును నేయువారు తక్కువగానున్నారు. ఇందువల్ల ప్రజలకు చాలా యిబ్బందులు కలుగుచున్నవి. ఈ యిబ్బందులను తొలగించుటకు కాంగ్రెస్ వాదులు పూనుకొనవలెను. ప్రతి యింటిలోను రాట్నమును స్థిరముగా నెలకొల్పుటకు వారు ప్రయత్నింపవలెను.

కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమము

కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమమును కొనసాగించుట కిప్పుడు జాతీయవాదులకందరికిని నుంచి అవకాశ మేర్పడినది. ప్రస్తుతము కమ్యూనిస్టులలో కొన్నివర్గములవారు ప్రజలలో పనిచేయుచున్నారు. వీరికిని యితరులకును యెట్టిసంఘర్షణయుండ నవసరము లేదు. అందరు కలిసి పనిచేయజాలనిచో నిందాగర్భితములను విమర్శలకును, అనుచితమగు తగాదాలకును తానొసంగకుండ యెవరికివారు విడివిడిగా పనిచేయుట ఉత్తమము.

కాంగ్రెస్ వారు అధికార పదవులలో నుండియున్నచో యిప్పటికి వారు గ్రామ స్వపరిపాలన మేర్పరుచుటకు చర్యలు గైకొని యుండెడివారు. కాంగ్రెస్ వారు మంత్రిపదవులను విడవజాలుటవల్ల ఈ యవకాశము లేకుండబోయినది. ఐనను పైని వివరించిన కార్యక్రమమును గ్రామములలో పట్టుదలతో కొనసాగించినయెడల గ్రామ స్వపరిపాలనమునకు అంకురార్పణ జరుగును. కాలక్రమేణ ఈయాశయము సంపూర్ణంగా సిద్ధించుటకు అవకాశములుకలుగును.

జాతీయప్రభుత్వము

అనధికారులను వ్యక్తులెంత ప్రయత్నించినను లేమిడిచే దేశములో కలుగుచున్న సంక్షోభకరములు పూర్తిగా తొలగవు. జాతీయప్రభుత్వ మేర్పడినగాని ఈసమస్య సంపూర్ణముగా పరిష్కారము కాజాలదు. కాని భారతదేశములో నున్న రాజకీయపక్షములవారు కలిసి యేకగ్రీవముగా కోరినప్పటికి దేశములో మతవిభేదములు కలవనుచు బ్రిటిషుప్రభుత్వమువారు స్వాతంత్ర్యమును నిరాకరించుచున్నారు. కక్షిదార్లు తగాదాను పరిష్కరింప ప్రాబల్యమాలి కక్షిదారులే స్వయముగా తగాదాను పరిష్కరించుకొనవలెనని న్యాయమూర్తి చెప్పునో యెంత సరసముగా నుండునో అంత సరసముగా బ్రిటిషుప్రభుత్వమువారు వ్యవహరించుచున్నారు. జాతీయప్రభుత్వ మేర్పడగానే అన్నిమతములవారు దోసిమసుదురు. ప్రతిష్టంభనము తొలగునను సూచనలు ప్రస్తుతము లేకపోయినను త్రోత్త రాజప్రతినిధిగా గానే స్థితిగతులలో అనుకూలమగు మార్పులగునని ఆశింపవచ్చును.

తిరుపతికి రెసిడన్షియల్ కళాశాల

దేవస్థానం కమిటీనిర్ణయము

తిరుపతి, సెప్టెంబరు 1: —

నిన్నటిదినము తిరుమల తిరుపతి దేవస్థాన కమిటి సమావేశము అధ్యక్షులు శ్రీ వి. రఘునాథరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగెను. అందులో తిరుపతిలో రెసిడన్షియల్ కళాశాలను స్థాపించుటకు తీర్మానించబడెను.

జిల్లాలో ధాన్యములను అమ్ము అంగళ్లకు సేల్సుటాక్సు లేదని జిల్లాకలెక్టరు ఉత్తరువు చేసిరి. ఈ ఉత్తరువు కొన్నవెలకు గాని కొన్నవెలకు తక్కువగా గాని అమ్ము అంగళ్లకు మాత్రము చెల్లును.

మొన్నటిదినము జరిగిన తిరుపతి 12 వ వార్డు బై ఎలక్షన్లో శ్రీ గో. సుందరరాజులు నాయుడు గారు ఎన్నుకొనబడిరి.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, సెప్టెంబరు 2:—

డా॥ సుబ్బరాయనుగారు నిన్న సాయంత్రం శంకరిదుర్గమునకు డి. ఏ. స్కాలిక్ గారు సివిలుడిఫెన్సు కమిషనరు ఉదకమండలమునకు వెళ్లిరి.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పైడిమర్రిభవనమున రేపు 3 వ తేదీ సాయంకాలం 6 గంటలకు వినాయక చవితి ఉత్సవం జరుగును. శ్రీమతి డి. హేమలతాదేవిగారు గాత్రపాట శ్రీ ప్రభల సత్యనారాయణగారు సారంగి వాయింతురు.

కలకత్తానగర దృశ్యాలు

'కలకత్తానగర వీధులలో దృశ్యాలు' అను శీర్షికకింద సెప్టెంబరు 1 తేదీ మా దినపత్రికలో ప్రకటించబడిన చిత్రాలు కలకత్తా 'స్టేట్సుమన్' పత్రికనుంచి గైకొనబడినవి.

అవినాశలింగంచెట్టిగారి విడుదల

టి. యస్. అవినాశలింగంచెట్టియారు ఒక నెల పెరోలుపై 31 వ తేదీన వేలూరు జైలునుండి విడుదల చేయబడి మదరాసు వచ్చిరి.

చవుకు కంబాల ధర కంట్రోలు

మదరాసు నగరంలోను, చంగల్పట్టుజిల్లా యందును చవుక కంబాల ధరలను ప్రభుత్వంవారు కంట్రోలుచేసి ప్రకటించిరి:—

టోకుధర—టన్నుకి నగరంలో రూ 19-8-0, సైదాపేట తాలూకా రు. 19-8-0 యితర తాలూకాలు రూ. 16-8-0.

చిల్లరధర గుండు (56 పౌండులు) కాల్వపొడ్డు మదరాసులో రు. 0-8-9 సైదాపేట తాలూకా రు. 0-8-9 ఇతరపోట్లు రు. 0-7-0 జిల్లాలో భాగాలలో యింకో 0-0-6 అధికం గానుండును.

కాగితంవ్యాపారస్థులకు లైసెన్సు

"మదరాసు కాగితం వ్యాపారస్థుల లైసెంసింగ ఆర్డరు" మదరాసు ప్రభుత్వం వారు ప్రకటించిరి. ఇది సెప్టెంబరు 25 నుండి అమలుజరుగును. 1940 ఆగస్టు 1 నుండి కాగితం వ్యాపారం చేస్తున్నవారు తప్పయితరులెవ్వరును యీ లైసెన్సు పొందు అర్హులుకారు. అర్హులయినవారికి మదరాసులో పరిశ్రమలశాఖ డైరక్టరుగారును జిల్లాలలో కలక్టరును లైసెన్సులు ఒసంగెదరు. కాగితంమిల్లులు వారిఏజెంటులును లైసెన్సు లేనివారికి కాగితం అమ్మరాదు.

వ్యాపారస్థులందరు లైసెన్సు యిచ్చిన అధికారికి సెలవారి లెక్కలు చూపాలి ప్రభుత్వంవారు ఒకరిపద్దనున్న సరకు యింకొకరికి యిమ్మని ఉత్తరువుచేయుటకు అధికారమీయబడెను. లైసెన్సు లేనివారెవ్వరు ఒక రీముకిమించి కాగితం దగ్గర నుంచుకోరాదు.

లైసెన్సుయిచ్చు అధికారివ్రాతమూలకమును అనుమతిపై ఒక రీముకిపైన కాగితం దగ్గరనుంచుకోవచ్చును.

స్మాలెంసుకు అపాయం

(1-వ పేజీ తరువాయి)

రగా బ్రియాన్స్కా నగరము పైయెగురుదెబ్బ కొట్టుటకై నెట్టుకొనివచ్చు రష్యనుసేనయొక్క గమన వేగమును తగ్గించుటకైనను శత్రువును చేతకాకపోయెను.

బ్రియాన్స్కాకు దక్షిణదిశనుగల గ్లూఖోవు నుండి రష్యనులు కొంచెము ముందుకు సాగినచో కాంటాపునుండి బ్రియాన్స్కాకుపోవు రైలుమార్గమును ఛేదింపగలిగియుందురు.

బ్రియాన్స్కానగరమునుండి దక్షిణముగా పోవు రైలుమార్గమున, నగరమునకు 60 మైళ్లు ఆగ్నేయమునగల కొమిరేచీ తమ ఆక్రమణక్రిందకు వచ్చినదని రష్యనులు ప్రకటించిరి.

వారాషిలావ్గ్రాదు ప్రదేశమున జర్మను తిరోగమనము

యూక్రేను ఆగ్నేయభాగమున డానెట్టు ప్రాంతమున స్టాలినోకు 60 మైళ్ల ఈశాన్యమునను వారాషిలావ్గ్రాదుకు 35 మైళ్ల నైరృతిగాను గల క్రాస్నిలచ్ తమక్రిందకు వచ్చినట్లు నేటి సోవియటుప్రకటనలో నున్నది. ఇచ్చట దక్షిణకోస్తాలో టాగన్‌రాగులో శత్రుశేషము నిశ్శేషమయినది. వారాషిలావ్గ్రాదు ప్రదేశమున శత్రువు తన సేనలను వెనుకకు మరలించినట్లు అంగీకరించెను. రష్యనులు కడు తీక్షణముగా విజృంభించుచున్నట్లు ఒప్పుకొనెను.

డ్నిపరు వంకకు పురోగమనం

యూక్రేనులో ఖార్కావు ప్రాంతమున ఖార్కావుకు పడమరను నైరృతి దిక్కునను డ్నిపరు వంకకు రష్యను పురోగమనము సాగుచున్నది.

రష్యాకు సహాయార్థము పోయిన పోలాండువారి ప్రథమ సైనికి డివిజను యుద్ధరంగములకు పోవుచున్నది. రష్యాసహాయార్థము మరొక పోలాండు సైనిక డివిజను కూడ తయారగుచున్నది.

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిక్ మేనేజరు, న. దాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్ కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ పాట్నా వరిష్. "దీనికి సరియైనమందు లోకములో లేదు." "హకీమ్ ఎ.ఎచ్. శాహ్ జహాంగిర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందుచే మీకు గుణము గలుగనికో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేయుచున్నారు.

నేను సివిల్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యునిగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై ఉదకపుంస్త్వముకూడ పోగొట్టుటకు స్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు త్రోత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సుకలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయు ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కెప్టెన్ బి. హెచ్. భార్గా ఐ.ఎం.ఎస్. రాజాఘాట్, (అస్సాం).

యిట్లా వ్రాశారు:—

సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరమీద విద్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను నా రోగులకు వాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కసలు ఇండియాలోతయారు చేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA,
Dist. GURDASPUR, **PUNJAB.**

దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

3-9-43 శుక్రవారం వినాయకచతుర్థికి
మ॥ గం. 3-15 లకు ప్రత్యేక మ్యాటనీ.

ఆమె కౌలు కుంపైనా, ప్రేమ కుంటిది కాదు.

బొంబాయి టాకీస్‌వారి ప్రణయపూరిత చిత్రము

"కిస్మత్"

నటీనటులు:

అశోక్ కుమార్

ముంతాజ్ శాంతి.

★ స్టార్ లో ★

8-వ వారం.

ప్రేక్షకులు క్రిక్కిరిసి పోతున్నారు.
ప్రతిరోజు సా॥ గం॥ 6-30, 9-30 రెండాటలు శుక్ర, శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం॥ 3 15 లకు మ్యాటనీ.

హైదరాబాదు	23-వ వారం
తిరుచినాపల్లి	6-వ వారం
బెంగుళూరు సిటీ	3-వ వారం

మైసూరులో త్వరలో విడుదల కానున్నది.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయునను. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత పెవిపోగులు, రెండు త్రోత్త ఉంగరాలు కాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, వేలకొలది రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూ॥గో॥

మా ఫ్రెంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు

వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

F-3(2-85)

FEDERAL INDIA CO,
(Photo Dept.) No. 233, Lahore.

— సరస్వతి టాకీస్ లో —

4-9-43 శనివారం నుంచి

కాంచనమాల, పుష్పవల్లి

వగైరాలు నటించిన

"బాలనాగమ్మ"

(తెలుగు)

రోజు 2 ఆటలు: సాయంత్రం గం 5-30, 9-30 లకు

మీ అభిమాన తార

కన్నాంబ

నటించిన

ప్రేమమతి

వెల్లింగ్టన్ లో

ది 4-9-43 శనివారంనుంచి

3-వ వారం ప్రవేశింపనున్నది

మిక్కిలి లాభకరమైనది

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్

వారిచే తయారుచేయబడిన

బి. 4992 చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు

చాల చౌక, ఎక్కువకాలము ఉండును. పర్టింగులకు ఇంటిలో అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును

ఇతరవూళ్లలో చిల్లరధర గజము 10 అణాలు కంటే హెచ్చులేదు

దక్షిణ ఇండియాలో చిల్లరదుకాణము లన్నిటియందు దొరకును.

మీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి.

విటమిన్-డి, లోహము సమృద్ధిగా కలవు

ఆవుపాలలోకన్న, క్లోరోలో ముఖ్యమయిన విటమిన్-'డి' లోహము కనీసం మూడురెట్లధికముగా వున్నవి. దీనిలో యీ రెండు సమపాళ్లలో కలిసినది. ఇది ఉష్టదేశపు శిశువులకు శ్రేష్ఠమయిన ఆహారము.

SUNSHINE క్లోరో

మంచి పత్రికు లందరివద్ద దొరకును. సన్‌షైన్ క్లోరో యజమానులు దీనిధరలు హెచ్చింపలేదు.

ఇండియా అంతటను సరఫరాలు ధారాళంగా కలవు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.